జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 8 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 45 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జేఎన్టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి
- మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడి
- మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు
- కార్యక్రమంలో సినీ నటుడు సాయి దుర్గ తేజ్, మహిళా ఉన్నతాధికారులు
- మహిళలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అమ్మే అవకాశం కల్పించామన్న సీఎం రేవంత్ రెడ్డి
- ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు
- తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు




**హైదరాబాద్ :**

మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్న సీఎం మనల్ని మనం సవరించుకోవాలని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయన్న సీఎం వాటిని కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. జేఎన్టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, సినీ నటుడు సాయి దుర్గ తేజ్, మహిళా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. - మిగతా 2 లో


2 లో

## ముగిసిన ఫిరాయింపు

# ఎమ్మెల్యేలపై విచారణ

- కడియం, దానంల కేసుల్లో తీర్పు రిజర్వ్
- సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ ముగించిన స్పీకర్
- 8 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్
- కడియం, దానంల భవితవ్యంపై ఉత్కంఠ

## గణపతి లొంగిపోతే

# రక్షణ కల్పిస్తాం



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రేవంత్ రెడ్డి సమక్షంలో లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు
- లొంగిపోయిన మావోయిస్టు పార్టీలోని కంప్యూటర్, సిగ్నల్ ఆపరేటర్లు
- 124 తుపాకులను పోలీసులకు అప్పగించిన లొంగిపోయిన మావోయిస్టులు
- లొంగిపోయిన వారిలో 125 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారు
- తెలంగాణకు చెందిన నలుగురు లొంగుబాటు

**హైదరాబాద్ :**

మావోయిస్టు లొంగుబాటుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం

# అమ్మాయి పెళ్లికి తులం బంగారం, సిల్క్ చీర

- ప్రతి మహిళకు రూ.2,500 ఆర్థిక సాయం
- మహిళపై టీవీకే విజయ్ వరాల జల్లు
- మహిళల కోసం ఎన్నో హామీలు ఇచ్చిన టీవీకే చీఫ్ విజయ్
- నవజాత శిశువుకు బంగారు ఉంగరం ఇస్తామని హామీ
- ప్రభుత్వ ఉద్యోగులు మినహా, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రూ.15 వేల ఆర్థిక సాయం
- ఏటా 6 గ్యాస్ సిలిండర్లు




**తమిళనాడు**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ హామీల వర్షం కురిపించారు. మహిళల కోసం అనేక వాగ్దానాలు చేశారు. తమిళనాడులో తాము అధికారంలోకి వస్తే నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, యువతులకు పెళ్లి కోసం తులం బంగారం, పట్టుచీర, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఆరు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీల వర్షం కురిపించారు. నవజాత శిశువులకు బంగారు ఉంగరం ఇస్తామని - మిగతా 2 లో

# యువత ఇకనైన మారండి


2 లో

- అంతిమయాత్రలో కాజీపేట ఏసీపీ భావోద్వేగ ప్రసంగం
- మద్యం మత్తులో యువకుడి మృతి..
- అంతిమయాత్రలో ఏసీపీ ప్రసంగం
- శవాన్ని చూసైనా మారండి అంటూ యువతకు హితబోధ
- తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించాలంటూ ఏసీపీ భావోద్వేగం
- చెడు స్నేహాలు వదులుకోవాలని, జీవితం విలువ తెలుసుకోవాలని సూచన


2 లో

## ఇక మీపై దాడులు చేయబోం,

# క్షమించండి

- గల్ఫ్ దేశాలకు సారీ చెప్పిన ఇరాన్ ప్రెసిడెంట్
- ఎనిమిదో రోజుకు చేరుకున్న యుద్ధం
- ఇప్పటి వరకు చేసిన దాడికి 'సారీ' అన్న పెజెష్కియాన్
- గల్ఫ్ దేశాలపై ఇక దాడులు చేయబోమన్న అధ్యక్షుడు
- పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం ప్రతిదాడి చేస్తామని హెచ్చరిక


2 లో

# మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది

- ఏపీ మంత్రి నారా లోకేశ్
- ప్రజలను వంచించడానికే ఆ హామీ అన్న లోకేశ్
- ప్రతి నెల రూ. 100 కోట్ల ముడుపులు అందాయని ట్వీట్
- రూ. 3,500 కోట్ల లాండరింగ్ జరిగిందన్న లోకేశ్

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై

# షర్మిల సెటైర్



- చంద్రబాబు జనాభా విధానంపై వైఎస్ షర్మిల వ్యంగ్యం
- ఉన్న పిల్లలకే దిక్కులేదు.. ఇప్పుడు ముగ్గురు ఎందుకని ప్రశ్న
- నిరుద్యోగులు ఆటోలు, ట్యాక్సీలు నడుపుకుంటున్నారని ఆవేదన
- రాష్ట్ర అప్పులు 12 లక్షల కోట్లకు చేరాయని మండిపాటు

**అమరావతి :**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనాభా నియంత్రణ ఎత్తివేత, ఎక్కువ మంది పిల్లలను కనడంపై అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్

# సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉంది
- భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో 'రైసినా డైలాగ్' సదస్సు
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం
- ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు
- 'సాంకేతికత-సుపరిపాలన' భవిష్యత్తు అంశాలపై చంద్రబాబు కీలక ఉపన్యాసం
- భవిష్యత్తులో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉందన్న సీఎం చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోందన్న సీఎం చంద్రబాబు అన్నారు




**అమరావతి :**

సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైసినా డైలాగ్-2026' సదస్సులో ఆయన పాల్గొన్నారు. 'సాంకేతికత-సుపరిపాలన' భవిష్యత్తు అంశాలపై చంద్రబాబు కీలక ఉపన్యాసం చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ అనేక విషయాల్లో కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉందని సీఎం అన్నారు. భవిష్యత్తులో అనేక

# సంపాదకీయం



## సేద్యం.. సమరం.. మహిళ!

అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం నడుస్తున్న వేళ భారత్ స్థూల దేశియోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా గత అంచనాల కంటే ఎక్కువగా ఉన్నట్టు కొత్త జీడీపీ గణాంకాలు వెల్లడించాయి. అత్యధికులకు ఉపాధి కల్పిస్తున్న సేద్య రంగ ఆధునికీకరణ విషయమై మరింత నిబద్ధత చూపేందుకు అది ప్రేరణ కావాలి. పశ్చిమాసియాలో జ్వలిస్తున్న యుద్ధాగ్నులు మన ఆర్థిక వ్యవస్థను మరీ ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని కుదిపివేసే ప్రమాదమున్నదన్న కఠోర వాస్తవాన్ని మనం విస్మరించకూడదు.ఒక దేశ ఆర్థిక కార్యకలాపాల విలువను మదింపు వేసేందుకు ప్రపంచ వ్యాప్తంగా అంగీకృతమైన ప్రమాణమే స్థూల దేశియోత్పత్తి (జీడీపీ). స్వాతంత్ర్యానంతరం తొలి దశాబ్దాలలో మన స్థూల దేశియోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా 50శాతం కంటే ఎక్కువగా ఉండేది. పారిశ్రామికాభివృద్ధి, సేవల రంగం పురోగతి కారణంగా ఆ వాటా క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఇది ఆరోగ్యకరమైన పరిణామమే. అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో వ్యవసాయరంగ వాటా తక్కువగా ఉంటుంది. అమెరికా జీడీపీలో వ్యవసాయం వాటా 0.8 నుంచి 0.9శాతం మాత్రమే కాగా చైనాలో అది 6.7 నుంచి 7 శాతంగా ఉన్నది. మన జీడీపీలో సేద్య రంగం వాటా ప్రస్తుతం 16 నుంచి 18శాతంగా ఉన్నది. కానీ దీనిపై ఆధారపడే జనాభా 40 శాతం వరకూ ఉంది. అందుకే ఆ రంగంలో దరిద్రాల శాతం ఎక్కువగా ఉంది. అది తగ్గాలంటే ఉపాధి కల్పనకు కల్పతరువుగా వ్యవసాయాన్ని అధునాతన రంగంగా రూపొందించుకోవడంపై దృష్టి పెట్టాలి. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను, నవీన వ్యవసాయ వ్యాపార సామర్థ్యంతో మిళితం చేయాలి. తద్వారా ఆహార ఉత్పత్తిదారులు అయిన రైతుల శ్రేయస్సు, వినియోగదారుల ప్రయోజనాల మధ్య సమతుల్యత సాధ్యమవుతుంది.వ్యవసాయ ఆధారిత సమాజాలలో అసమానతలను రూపుమాపేందుకు జీవనాధార వ్యవసాయాన్ని వాణిజ్య వ్యవసాయంగా సత్వరమే పరివర్తన చెందించవలసిన అవసరమున్నది. వ్యవసాయరంగంలోని మహిళల స్థితిగతులను పరిశీలిస్తే ఆ అసమానతలు ఎంతగా ఉన్నాయో అర్థమవుతుంది. ఆ అసమానతల నిర్మూలన విషయమై ప్రపంచ ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి 2026ను అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా ప్రకటించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆహారోత్పత్తిలో పాల్గొంటున్న వారిలో 60 నుంచి 80శాతం దాకా మహిళలే కావడం విశేషం. అయితే భూ యాజమాన్యం, ఆదాయాలలో స్త్రీ పురుషుల మధ్య తీవ్ర అంతరాలు ఉన్నాయి. మన దేశంలోనూ ఇదే పరిస్థితి ఉన్నది. ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొంటున్న భారతీయ మహిళల్లో 80శాతం మంది వ్యవసాయరంగంలోనే ఉన్నారు.అయితే చిన్నవో పెద్దవో సొంత భూకమతాలు ఉన్నవారు కేవలం 8 నుంచి 14శాతం మంది మాత్రమే. వ్యవసాయరంగంలోని మహిళల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు రూపొందించి అమలుపరుస్తున్నప్పటికీ అసమానతలు ఎంతకూ తగ్గిపోవడం లేదు. పురుషుల కంటే ఎక్కువగా శ్రమిస్తున్న మహిళా రైతులు, రైతు కూలీలకు న్యాయం జరగడమే లేదు. వీటికి తోడు వాతావరణ మార్పు విషమ ప్రభావాలు వ్యవసాయరంగంలోని మహిళలను బాగా కుంగదీస్తున్నాయి. ఆర్థిక నష్టాలకు మరింతగా గురవుతున్నారు. తమ జీవనోపాధికి మరో గత్యంతరం లేకనే ఈ అసంఖ్యాక శ్రామికులు వ్యవసాయరంగంలో కొనసాగుతున్నప్పటికీ ఆహారోత్పత్తిలో వారి దీక్షాదక్షతలు ఎనలేనివని అనడంలో సందేహం లేదు. ఈ వాస్తవాన్ని గుర్తించి వ్యవసాయరంగ మహిళలకు న్యాయం చేయడం సమాజాల, ప్రభుత్వాల నైతిక కర్తవ్యం.ఒక పక్క వాతావరణ మార్పుతో పర్యావరణ వ్యవస్థలు ఛిద్రమవుతుండగా మరో పక్క యుద్ధాలు విరుచుకుపడుతున్న తరుణమిది. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాఇజ్రాయెల్ దాడులు, తత్ఫలితంగా పశ్చిమాసియా అంతటా వ్యాపిస్తున్న యుద్ధ జ్వాలలు మన ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయరంగంపై ప్రతికూల ప్రభావాలను చూపనున్నాయి. వీటిలో ముఖ్యమైనది ఎరువుల కొరత. భారత వ్యవసాయరంగానికి కీలకమైనవి యూరియా, అమ్మోనియా. వీటి ప్రధాన ఉత్పత్తిదారు ఇరాన్. ప్రస్తుత పరిస్థితులలో ఆ

# సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి -** తెలిసిందేని ఆయన వ్యాఖ్యానించారు. అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోందన్న సీఎం చంద్రబాబు, మన దేశం భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుందన్నారు. డిప్లొమసీ, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుందని తెలిపారు.అమరావతిలో క్రియేటివ్ సిటీ: విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారని, ప్రపంచ అత్యుత్తమ కంపెనీల్లో పనిచేసే వారిలోనూ మన వాళ్లే ఎక్కువగా ఉన్నారని సీఎం అన్నారు. విభిన్నంగా ఆలోచించే వారి కోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీలో డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీ నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఆరోగ్యరంగంలో పెనుమార్పులు వస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. త్వరలో




డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని వివరించారు.'3 దశాబ్దాల క్రితమే ఐటీ విస్తరణ గురించి చెప్పాను. 1995లో సీఎం అయ్యాక ఐటీ రంగానికి ప్రాధాన్యత ఇచ్చాను. హైటెక్ సిటీని, సైబరాబాద్‌ను అభివృద్ధి చేశా. ఇప్పుడు నేడు అమరావతిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. పెట్టుబడులతో వచ్చేవారికి జాప్యం లేకుండా అనుమతి ఇస్తున్నాం.పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం: ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుందని దీనికోసం, పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకమని సూచించారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5 శాతమే ఉందని, 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పిన వాళ్లే ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉండాలని చెబుతున్నామని వివరించారు. ఇద్దరి కంటే ఎక్కువమంది ఉన్నవారికి అనేక

# మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రం తెలంగాణ

**మొదటిపేజీ తరువాయి -** ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులని, తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉందని అన్నారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని, సమాజంలో మహిళలకు ఇబ్బందులు పెరిగిపోతున్నాయని, మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారని తెలిపారు.

**మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చాం :** మన కుటుంబ సభ్యులపై జరిగే వేధింపులను ఎలా భావిస్తామో, ఇతర మహిళల విషయంలో కూడా అదే విధంగా స్పందించాలని సీఎం కోరారు. కాలేజీలు, కార్యాలయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా హాళ్లు వంటి ప్రదేశాల్లో మహిళల భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, మహిళలపై వేధింపులు జరిగితే నిర్లక్ష్యం చేయడం కూడా ఒక రకంగా నేరమే అని పేర్కొన్నారు. మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చామని, ఇళ్ల కేటాయింపులు మహిళల పేరుతో వస్తున్నాయని అన్నారు. లక్షలాది మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌లో అమ్మే అవకాశం కల్పించామని వెల్లడించారు.

**తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రం :** హైటెక్ సిటీలో మహిళలకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశామని, మహిళలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అమ్మే అవకాశం కల్పించామని సీఎం తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, పెట్రోల్ బంకులను మహిళాలను నిర్వహించే అవకాశాలు తీసుకవచ్చామని గుర్తు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్రానికి మహిళా యూనివర్సిటీ తీసుకువచ్చామని తెలిపారు. జిల్లాల్లో మహిళా కలెక్టర్లు, ప్రభుత్వంలో ముఖ్య పదవుల్లో మహిళలకు ప్రధాన పాత్రను కల్పించామని, తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిద్దామమని అన్నారు. మహిళలు చదువుకొని, ఉద్యోగాలు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వివరించారు."మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మనల్ని మనం సవరించుకోవాలి.




మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయి. మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉంది. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది.

# గణపతి లొంగిపోతే రక్షణ కల్పిస్తాం

**మొదటిపేజీ తరువాయి -** ఆయుధాలతో లొంగిపోయారు. మావోయిస్టులు 124 ఆయుధాలను అప్పగించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక రీజినల్ కమిటీ సభ్యుడు, పది మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 46 మంది ఏరియా కమిటీ సభ్యులు, 70 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. 130 మందిలో 125 మంది ఛత్తీస్‌గఢ్, 4 తెలంగాణ, ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ఒక INSAS LMG రైఫిల్, (31) AK`47 రైఫిళ్లు, (21) INSAS రైఫిళ్లు, (20) SLR రైఫిళ్లు, (18) 303 రైఫిళ్లు, 33 ఇతర తుపాకులను పోలీసులకు అప్పగించారు. డీజీపీ శివధర్ రెడ్డి, డీఐజీ సుమతిని సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

**మంచి జీవితం గడిపేలా కృషి :** భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయేలా పోలీసులు కృషి చేశారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసులు నక్సలైట్లలో ఒక నమ్మకాన్ని కల్పించారని, లొంగిపోయిన వాళ్లు మంచి జీవితం గడిపేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అహింసా పద్ధతిలోనే బ్రిటీషర్లపై పోరాడి స్వాతంత్ర్యం తెచ్చుకున్న చరిత్ర మనదని, హింస, ఆయుధాలతో పోరాటం ఒక్కటే పరిష్కారం కాదని గాంధీ చాటి చెప్పారని అన్నారు. అణ్వాయుధాలు ఉన్న దేశాలు కూడా ఇవాళ చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకుంటున్నాయని, ఇంకా అజ్ఞాతంలో ఉన్న నక్సలైట్లకు విజ్ఞప్తి చేస్తున్నానని, ప్రజలతో మమేకమై కలిసి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు.

**అమిత్ షా సూచించారు :** దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారన్న సీఎం తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారుని గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగింది చేస్తామని నక్సలైట్ నేతలతో చెప్పానని, నక్సలైట్ నేతల డిమాండ్లను కేంద్రహోం మంత్రితో చర్చించానని, లొంగిపోయిన వారి మెరుగైన జీవితానికి హామీ ఇవ్వాలని అమిత్ షా సూచించారని అన్నారు. అమిత్ షాతో చర్చల తర్వాత నక్సలైట్ నేతలతో మళ్లీ చర్చించానని, కేంద్రహోంమంత్రితో చర్చల సందేశాన్ని



నక్సలైట్ నేతలకు వివరించానని, తమ చర్చల అనంతరం ఒకేసారి 130 మంది మావోయిస్టులు లొంగిపోయారని అన్నారు. ఒకేసారి ఇంతమంది మావోయిస్టులు ఏ రాష్ట్రంలోనూ లొంగిపోలేదని, ఇప్పటివరకు తెలంగాణలో 700 మంది మావోయిస్టులు లొంగిపోయారని వివరించారు.

**హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం :** లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్యాకేజీతో పాటు ఆరోగ్య భద్రత కార్డు కల్పిస్తామన్న రేవంత్ రెడ్డి నిమ్స్ వంటి ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు పొందే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తామని చెప్తున్నామని, ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో భూమి లభ్యత

## మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది

**మొదటిపేజీ తరువాయి -** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక అసలు కథ వేరే ఉందని, ఆ హామీ కేవలం ప్రజలను వంచించడానికేనని లోకేశ్ ఆరోపించారు. ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారంగా చేసుకుని, గత ఐదేళ్లలో జరిగిన అవినీతి చిట్టాను ఆయన బయటపెట్టారు. ఈ మేరకు జాతీయ మీడియాలో వచ్చిన కథనాల క్లిప్పింగ్ లను కూడా లోకేశ్ తన ట్వీట్ లో పంచుకున్నారు.మద్యం వ్యాపారం ద్వారా ప్రతి నెలా సుమారు వంద కోట్ల రూపాయల మేర ముడుపులు అందాయని, మొత్తంగా 3,500 కోట్ల రూపాయల మేర మనీ లాండరింగ్ జరిగిందని లోకేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే 1,048 కోట్ల రూపాయల నగదు లావాదేవీల జాడను వెలికితీసిందని గుర్తుచేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మద్య నిషేధం గురించి ప్రసంగాలు చేస్తుంటే, మరోవైపు ఆయన అనుచరులు అక్రమ మద్యం ద్వారా వేల కోట్లు గడించారని మండిపడ్డారు. ఈ క్రమంలో వేలాది పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలకు ఈ దోపిడీపై సమాధానం చెబుతారా? లేక మౌనంగా ఉండిపోతారా? అంటూ జగన్‌కు లోకేశ్ సూటి ప్రశ్న సంధించారు.

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్

**మొదటిపేజీ తరువాయి -** యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు."చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదం. ఉన్న బిడ్డలకే దిక్కులేదు... ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా? మీరిచ్చే బోడి 25 వేల కోసం మూడో బిడ్డను కనమంటారా? ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారు. రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు కాలేదు. మీరు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ఉద్యోగుల జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆరోగ్య శ్రీ పథకానికి 3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్ పథకానికి 6 వేల కోట్లు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారు. మాఫియాలు చేసుకుంటూ, రాష్ట్రాన్ని దోచుకుంటూ... బిడ్డలను కనమని చెబితే ఎలా చంద్రబాబు గారూ?" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

## ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ


**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం క్లైమాక్స్ కు చేరుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పక్షాన చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈరోజు తుది విచారణ ముగించారు. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగుస్తుండటంతో స్పీకర్ తీసుకున్న నిర్ణయం కీలకంగా మారింది. ఇందులో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చీట్ ఇచ్చిన స్పీకర్, వారిపై ఉన్న పిటిషన్లను కొట్టివేశారు. అయితే, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసుల్లో మాత్రం తీర్పును రిజర్వ్ చేశారు. వీరిద్దరి భవితవ్యంపై స్పీకర్ ఏ క్షణమైనా తుది తీర్పు వెలువరించే అవకాశం ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.ద

## అమ్మాయి పెళ్లికి తులం బంగారం, సిల్క్ చీర

**మొదటిపేజీ తరువాయి -** విజయ్ తెలిపారు. మహిళలకు అన్ని రకాల ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగులు మినహా, 60 సంవత్సరాల వయస్సు వరకు మహిళలందరికీ నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందిస్తామని విజయ్ వెల్లడించారు. అన్నపూరణి సూపర్ సిక్స్ పథకం కింద ఈ ఆరు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని అన్నారు.కామరాజర్ కల్వి ఉరుతి తిట్టం పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సంవత్సరానికి రూ.15,000 అందిస్తామని అన్నారు. మామల్లపురంలో టీవీకే ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ ఈ హామీలు ఇచ్చారు.

# ఇక మీపై దాడులు చేయబోం, క్షమించండి

**మొదటిపేజీ తరువాయి -** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కొనసాగుతున్న సమయంలో, గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆస్తులపై బాంబు దాడులు చేస్తోంది. తమ దేశంపై దాడులు చేస్తే ప్రతిదాడి చేస్తామని గల్ఫ్ దేశాలు కూడా ఇరాన్‌ను హెచ్చరించాయి. ఇలాంటి తరుణంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది.ఇరాన్ ప్రజలను ఉద్దేశించి అధ్యక్షుడు ఒక టీవీ ఛానల్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై ఇక ఎలాంటి దాడులు జరగబోవని పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. అయితే పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు."ఇరాన్ దాడికి గురైన పొరుగు దేశాలకు నా తరఫున, ఇరాన్ ప్రజల తరఫున క్షమాపణలు చెబుతున్నాను. గల్ఫ్ దేశాలపై ఇక దాడులు జరగవు. ఇరాన్‌పై ఆ దేశాలు దాడి చేయకపోతే తాము కూడా ఎలాంటి క్షిపణులు ప్రయోగించకూడదని తాత్కాలిక నాయకత్వ మండలి నిర్ణయించింది" అని ఇరాన్ స్టేట్ టీవీలో ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.పొరుగు దేశాలపై దాడులు చేయడం తమ ఉద్దేశం కానేకాదని అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రం కాకూడదనే ఉద్దేశంతో గల్ఫ్ దేశాలపై దాడులు చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఇరాన్ లొంగిపోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై కూడా పెజెష్కియాన్ స్పందించారు. టెహ్రాన్ లొంగిపోయే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇరాన్ లేదా ఇరాన్



# యువత ఇకనైన మారండి



**మొదటిపేజీ తరువాయి -** హనుమకొండ జిల్లాలో ఓ పోలీసు ఉన్నతాధికారి చేసిన ప్రసంగం ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఖాకీ దుస్తుల్లో కఠినంగా కనిపించే పోలీస్ అధికారిలోని తండ్రి మనసును ఆవిష్కరించింది. మద్యం మత్తులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఓ యువకుడి అంతిమయాత్రలో కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి పాల్గొని, అక్కడున్న యువతకు ఆవేదనతో చేసిన హితబోధ అందరినీ కదిలించింది. సమాజం పట్ల బాధ్యతతో ఆయన మాట్లాడిన మాటలు లక్షలాది మందిని ఆలోచింపజేస్తున్నాయి. కాజీపేట పరిధిలో ఓ యువకుడు మద్యం సేవించి వాహనం నడుపుతూ ప్రమాదానికి గురై మరణించాడు. అతని అంతిమయాత్రలో పాల్గొన్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, మృతుడి స్నేహితులను ఉద్దేశించి భావోద్వేగంగా ప్రసంగించారు. "క్షణకాలపు మత్తు కోసం జీవితాలను పణంగా పెడుతున్నారు. గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు బానిసలై యుక్త వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు చనిపోతే నష్టపోయేది కేవలం మీ కుటుంబమే. కూలీనాలీ చేసి మిమ్మల్ని పెంచి పోషిస్తున్న మీ తల్లిదండ్రుల కన్నీళ్లకు ఎవరు సమాధానం చెబుతారు?" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు."పుట్టినా, చచ్చినా, పార్టీల్లో గెలిచినా, ఓడినా.. అన్నింటికీ తాగడమే పనిగా పెట్టుకున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. మిమ్మల్ని అభివృద్ధి మార్గంలో నడిపించేవాడే నిజమైన స్నేహితుడు. మద్యం తాగమని, గంజాయి పీల్చమని ప్రోత్సహించేవాడు స్నేహితుడు కాదు, మీ జీవితాన్ని నాశనం చేసే శత్రువు. అలాంటి చెడు స్నేహాలను వెంటనే వదిలేయండి. చనిపోయిన మీ స్నేహితుడి శవాన్ని చూసైనా మీలో మార్పు రావాలి" అంటూ హెచ్చరించారు.ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనదని, పేదరికాన్ని జయించి ఉన్నత స్థానాలకు ఎదగాలే తప్ప ఇలా అర్థాంతరంగా తనువు చాలించకూడదని హితవు పలికారు. "జీవితం ఒక్కటే, అది మళ్లీ రాదు. క్రమశిక్షణతో బతకండి. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, వారి ఆశలను నిలబెట్టండి" అని సూచించారు. ప్రస్తుతం ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. శాంతిభద్రతల పరిరక్షణే కాకుండా, సామాజిక బాధ్యతతో ఆయన స్పందించిన తీరుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి పోలీస్ అధికారి ఇలా స్పందిస్తే యువతలో మార్పు రావడం ఖాయమని కామెంట్లు పెడుతున్నారు.

# ఆపరేషన్ "వజ్రప్రహార్" లో భాగంగా జిల్లా కేంద్రంలో "మెగా కార్డన్ డే"

... కార్డెన్ ఉ సెర్చ్ ఆపరేషన్ లో స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్

అక్రమంగా విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన 15 మద్యం బాటిళ్లు, రికార్డులు పత్రాలు సరిగా లేని 24 టూవీలర్లు, 2 ఆటోలు స్వాధీనం

పాత కేసుల్లో నిందితులతో మాట్లాడి గంజాయి, దొంగతనాలు, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళితే గట్టిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన జిల్లా ఎస్పీ

జిల్లా కేంద్రంలోని సున్నిత ప్రాంతాలైన శికారి కాలనీ, బుడ్డప్ప నగర్ లలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ ... జిల్లా ఎస్పీ గారి నేతృత్వంలో పాల్గొన్న 100 మంది పోలీసులు, స్పెషల్ పార్టీ బలగాలు





**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 07):** రాష్ట్ర ఐ+గా హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు ఈగల్ చీఫ్ ఉ ×+గా ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆధ్వర్యంలో స్థానిక శికారి కాలనీ, బుడ్డప్ప నగర్ లలో కార్డెన్ ఉ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి. ఈ మెగా ఆపరేషన్ లో జిల్లా ఎస్పీ పాటు ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్ , అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు మరియు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన ఈ హాట్ స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ కాలనీలలో పార్క్ చేసిన వాహనాలపై తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, తదితర వాహనాల రికార్డులు, పత్రాలు పరిశీలించి పత్రాలు సరిగా లేని 24 టూవీలర్లు, 2 ఆటోలను ఎస్పీ ఆదేశాలతో సీజ్ చేశారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణ చేపట్టారు.పాత కేసుల్లో ఉన్న నేరస్తుల కదలికలపై సమాచారం సేకరించారు. అక్రమ కార్యకలాపాలపై నిఘా ఉంచారు. ఓ ఇంట్లో అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన అక్రమ మద్యం బాటిళ్లు 15 స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ స్థానికులతో సమావేశమై మాట్లాడారు... జిల్లాలో శాంతి భద్రతలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టామన్నారు. గంజాయి, ఇతర మాద కద్రవ్యాలు, దొంగతనాలు, రౌడీ కార్యకలాపాలు మరియు ఇతర చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పాత పంథా కొనసాగించాలనుకుంటే షీట్లు ఓపెన్ చేసి ప్రత్యేక నిఘా కొనసాగించి చట్టపరంగా గట్టి చర్యలు ఉంటాయన్నారు. ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుం దని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ముఖ్యంగా యువత మేల్కోవాలి. ఒకసారి పెడదోవను ఎంచుకుంటే ఆ కుటుంబాలు ఎలా నాశనమౌతాయో గుర్తించాలి. మాదకద్రవ్యాల వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్య, ఉద్యోగం మరియు కుటుంబ అభివృద్ధి మరియు ఆరోగ్య పరిస్థితులపై ప్రభావితం చేస్తుందని వివరించారు. యువత మాదకద్రవ్యాలను వదిలి సానుకూల




మార్గంలో జీవించాలి. ఇది వ్యక్తిగత భవిష్యత్తు, కుటుంబం మరియు సమాజం కోసం అవసరం. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర కీలకం. గంజాయిని అరికట్టడం మనకెందుకులే అనే భావనను విడనాడాలి. సమాజంలో పరివర్తన మరియు బాధ్యతాయుతమైన జీవన శైలిని ప్రేరేపించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికా రులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి " ఆపరేషన్ వజ్రప్ర హార్ ప్రతిజ్ఞ " నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ జూూ+జా టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ , రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , వెంకటేష్ నాయక్ , జయపాల్ రెడ్డి, ఈగల్ ఆర్ ఎస్ ఐ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.డి.టి సంస్థ యొక్క "యాఫ్.సి.ఆర్.ఏ" ను రెన్యువల్ చేయాలని

బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణములో ర్యాలీ




**పెనుగొండ: ప్రజా జ్యోతి న్యూస్ : మార్చి 7 :శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ కేంద్రములో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ మరియు అతని బృందం నేడు పెనుకొండ తహాశీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ దర్గా సర్కిల్ యాస్ కే డి సర్కిల్ తెలుగుతల్లి సర్కిల్ యన్ టి ఆర్ సర్కిల్ మీదగా పెనుకొండ పట్టణంలోని కేంద్ర ప్రభుత్వశీ ఆధ్వర్యములో నడిచే తపాలా శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నీ చేపట్టడం జరిగినది.అనంతరం బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యములో పెనుకొండ పట్టణంలోని తపాలా శాఖ కార్యాలయం ను ముట్టడి చేయడం జరిగినదిఈ కార్యక్రమన్నీ ఉద్దేశించి శివరామకృష్ణ మాట్లాడుతూ "ఆర్ డి టి. ఎఫ్ సి ఆర్ ఎ ను రెన్యువల్ చేయాలని,లేని పక్షములో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద మరియు వాటి కార్యాలయాల ముట్టడి ద్వారా తీవ్ర ఒత్తిడి తీసుకు వస్తాము అని అలాగే బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్డిటి సేవలు చాలా ఉపయోగకరము అని సేవలకు ఆటంకం కలిగించడం చాలా దారుణం అని తెలియజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో జనసంఘం వ్యవస్థాపకులు దాసాగానిపల్లె కుళ్ళయ్యప్ప జై భీమ భారత్ పార్టీ నాయకులు రాయలసీమ కో ఆర్డినేటర్ చల్లాపల్లి ఈశ్వర్ రంగేపల్లి కదిరప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం




**ఆళ్లగడ్డ మార్చి 07 ప్రజా జ్యోతి న్యూస్** :మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం పాఠశాలలకు సెలవు దినం సందర్భంగా ముందస్తు వేడుకలుగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్లలో కే పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులు శుభ , హెబ్సిబా, భార్గవి, అశ్విని, ధరణి, శ్వేత మరియు విద్యార్థి బృందంతో కలిసి శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ వందనం వందనం మహిళా వందనం జయహో నారీమణి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా అపస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అధ్యక్షులు మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో పురుషులకు సమానంగా మహిళల పోరాటపటిమను స్మరించుకుంటూ ఘనమైన నివాళి అర్పించుకుంటూ నేటి పోటీ ప్రపంచంలో విద్య వైద్య క్రీడా రాజకీయ వైజ్ఞానిక సైనిక వ్యాపార ఉద్యోగ ఉపాధ్యాయ సమాజ సేవ రంగంలో రాణిస్తూ అనేక రంగంలో పురోభివృద్ధి సాధిస్తున్న మాన్యులు మహిళా మూర్తులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు భారతదేశమంటే భారతమాత ఒక తల్లి స్వరూపం స్త్రీలు సృష్టికి మూలం ఇండియన్ సొసైటీలో ఉమెన్ పిల్లర్ తెలుపుతూ మహిళా సాధికారతకు మార్పు అన్నది మొదట కుటుంబ వ్యవస్థలో అబ్బాయిలు అమ్మాయిలు సమానంగా ఒకే రీతిలో చూడటం సదవేషములగాని మరి ఏ విషయంలో అయినా అసమానతలు లేకుండా చూడాలి విద్యాసంస్థలలో ఉపాధ్యాయులు బాలికల బాలుర విషయంలో ఆలోచన పరిధిని గమనించి మంచి వైపు నడిపించి జనరల్ ఈక్వాలిటీ భావనను పెంపొందించి సమాజానికి ఉత్తమ పౌరులను అందించి నేటి బాలికలైన విద్యార్థులు రేపటి మహిళలు కావున వారికి మనోధైర్యం ఆత్మవిశ్వాసం లక్ష్యం జీవితములో సాధించాలన్న భావన పెంపొందించాలి అని సందేశం ఇచ్చారు.

# వికలాంగుని అభిమానానికి వైయస్ జగన్ ఫిదా!




**మార్చి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కుమార్తె రిసెప్షన్ సందర్భంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రొద్దుటూరు పర్యటనలో హృదయాన్ని కదిలించే ఒక సంఘటన చోటుచేసుకుంది. హెలిప్యాడ్ నుంచి రిసెప్షన్ వేదిక వరకు వెళ్తున్న సమయంలో ఒక వికలాంగ అభిమాని కాన్వాయ్‌తో పాటు ఎంతో కష్టపడి పరుగెత్తుకుంటూ వస్తుండటం జగన్ గమనించి, ఆ అభిమాని చూపించిన అచంచలమైన ప్రేమ, అభిమానాన్ని చూసి వెంటనే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి చెప్పి ఆ అభిమానిని తప్పక గుర్తించి తాడేపల్లికి పిలుచుకుని రావాలని ఆదేశించారు.జగన్ ఆదేశాల మేరకు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆ అభిమానిని కనుగొని తన ఇంటికి పిలిపించుకుని అతని క్షేమసమాచారం తెలుసుకున్నారు. ఆ సమయంలో అతని పేరు మహబూబ్ బాషా అని తాను ఒక ఆటో డ్రైవర్ అని తెలిసింది. అనంతరం జగన్ పంపిన సందేశాన్ని అతనికి తెలియజేశారు. అంతేకాకుండా తానే స్వయంగా అతన్ని తాడేపల్లికి తీసుకెళ్లి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడేలా చేస్తానని భరోసా ఇవ్వడంతో మహబూబ్ బాషా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తన అభిమాన నాయకుడిని కలిసే రోజు దగ్గరలో ఉందనే ఆనందంతో అతని కళ్లలో ఆనందభాష్పాలు మెరిశాయి.

# మైదుకూరు పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్!

జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో మైదుకూరు పట్టణ పరిధిలోని జగనన్న కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ తనిఖీల్లో సరైన రికార్డులు లేని 5 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు స్వాధీనం.

రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్!

అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు...చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక!



**మార్చి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుఝామున జిల్లాలోని మైదుకూరు అర్బన్ పి.ఎస్ పరిధిలోని జగనన్న కాలనిలో 'ఆపరేషన్ వజ్రప్రహార్' లో భాగంగా మైదుకూరు డి.ఎస్.పీ జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు అలాగే అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో వేటకొడవళ్లు, బాంబులు మరియు నిషేధిత ఆయుధాల కొరకు అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. సరైన రికార్డులు లేని 5 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని సూచించారు. కార్డన్ అండ్ సర్చ్ తనిఖీల్లో మైదుకూరు సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి గారు బనగానపల్లె క్యాంప్ కార్యలయం అందూ బాట్లో ఉంటాడు

**ప్రజా జ్యోతి బనగానపల్లె (ప్రతినిది )మార్చి =7 :** ఈరోజు అనగా శనివారం నాడు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారు సాయంత్రం 5:00 గంటల నుండి బనగానపల్లె క్యాంప్ కార్యాలయం లో అందుబాటులో ఉంటారని మంత్రి పిఏ అన్నారు బనగానపల్లె నియోజకవర్గం ప్రజలు ఏమైన సమస్యలు ఉంటే మంత్రి గారికి చెప్పుకోవచ్చంన్నారు

# ,,దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు వితరణ,,





**కూనవరం మార్చి 7( ప్రజా జ్యోతి ),,:** పోలవరం జిల్లా చింతూరు సబ్ డివిజన్ కూనవరం మండలం కూనవరం గవర్నమెంట్ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 45 మంది స్కూల్ పిల్లలకు పరీక్ష ప్యాడ్లను దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగింది పిల్లలందరూ మంచిగా చదివి మంచిగా ఉత్తీర్ణత సాధించాలని బిజెపి సీనియర్ నాయకులు రామారావు తెలియడం జరిగింది దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చింతూరు డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పరీక్ష సమయంలో ఎటువంటి ఇబ్బందులు కు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. దానధర్మ చారిటబల్ ట్రస్టు ద్వారా పరీక్ష పరీక్ష ప్యాడ్లు తీసుకున్నటువంటి పిల్లలు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ బిజెపి సీనియర్ నాయకులు రామారావు బుడుగుల బద్రి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిచ్చడి అప్పారావు పాఠశాల సిబ్బంది మరియు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చింతూరు డివిజన్ అధ్యక్షులు గీద శ్రీనివాసరావు పాల్గొన్నారు

# అభివృద్ధి పథంలో జీలుగుమిల్లి నాణ్యమైన సి.సి. రోడ్ల నిర్మాణమే లక్ష్యం చిర్రి జగదాంబ

పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు మరియు అధికారులకు దిశానిర్దేశం.

గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్న మార్గాల్లో రోడ్లు నిర్మిస్తుండటంతో స్థానిక గ్రామస్తుల హర్షం.

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, క్షేత్రస్థాయిలో పర్యటించే సర్పంచ్ నిబద్ధతపై ప్రజల ప్రశంసలు.





**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధే ధ్యేయంగా జీలుగుమిల్లి గ్రామ సర్పంచ్ చిర్రి జగదంబ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఆమె శ్రీకారం చుట్టారు.గ్రామ పారిశుధ్యం మరియు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే క్రమంలో భాగంగా ప్రస్తుతం పలు చోట్ల సి.సి. రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

**రామన్నపాలెం:** చర్చి వద్ద నుండి కొత్తూరు శ్రీనివాసరావు ఇంటి వరకు సుమారు 130 మీటర్ల పొడవు గల సి.సి. రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.

**పసుపులేటి రంగా ఇల్లు:** ఈ ప్రాంతంలోని కనెక్టింగ్ రోడ్డు పనులను కూడా సర్పంచ్ ప్రారంభించారు.

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ:** కేవలం పనులను మంజూరు చేయించడమే కాకుండా, సర్పంచ్ స్వయంగా పనుల వద్దే ఉండి పర్యవేక్షించడం విశేషం. రోడ్డు నిర్మాణంలో వాడుతున్న మెటీరియల్, సిమెంట్ మిశ్రమం మరియు ఇతర సాంకేతిక ప్రమాణాలను ఆమె దగ్గరుండి పరిశీలిస్తున్నారు."ప్రభుత్వ నిధులు ప్రతి పైసా వృథా కాకూడదు. ప్రజలకు ఉపయోగపడే పనులు అత్యంత నాణ్యతతో ఉండాలి. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదు."చిర్రి జగదంబ, సర్పంచ్.

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు:** గత కొంతకాలంగా ఈ మార్గాల్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న స్థానికులు, కొత్త రోడ్ల నిర్మాణంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ స్వయంగా పనుల నాణ్యతను పరిశీలించడం పట్ల ప్రజలు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. చిర్రి జగదంబ వంటి నిబద్ధత కలిగిన నాయకురాలు ఉండటం తమ గ్రామానికి అదృష్టమని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా బాయ్స్ హై స్కూల్ లో శుభాకాంక్షలు తెలియజేసిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్

– సురేంద్రబాబు





**చాగలమర్రి , మార్చి 07( ప్రజా జ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సురేంద్ర బాబు అధ్వర్యంలో బాలికలకు అర్థమయ్యే విధంగా లింగ వివక్షత మరియు లింగ సమానత్వం గురించి వివరిస్తూ ప్రస్తుత కాలంలో ఆడవారు సాధిస్తున్న విజయాలను మరియు సమాజంలో ఆడవారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వాటిని ఎదుర్కొనేందుకు వ్యక్తిగతంగా క్రమశిక్షణతో కూడిన విద్య యొక్క గొప్పతనంని వివరించడము జరిగింది. ఇందులో భాగంగా ఎఎన్ఎం సీహెచ్ గార్లెట్ , ఆశ కార్యకర్తలు సరళ మరియు పుష్పాలత పాల్గొన్నారు..

# అనాథ వృద్ధులకు ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీ



**హోళగుంద, మార్చ్ 7,ప్రజా జ్యోతి న్యూస్** – మండల కేంద్రంలోని అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు స్వామి వివేకానంద ట్రస్ట్ ఆదోని,భారత్ యూత్ అసోసియేషన్ హోళగుంద సభ్యులు 50 వ నెల అనాధ వృద్ధ మహిళలకు, వికలాంగులకు, నిత్యవసర సరుకులు అందజేశారు. నిరుపేద కుటుంబమైన హోటల్ ఈరన్న,ఎర్రమ్మ దంపతులకు,మార్లమడికి గ్రామానికి చెందిన వృద్ధురాలు రాధమ్మ, గ్రామానికి సేవలందిస్తున్న గుర్కా నిరుపేద కుటుంబానికి శనివారం నిత్యవసర సరుకులు అందజేశారు. స్వామి వివేకానంద ట్రస్ట్, భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వికలాంగుడు అయి నటువంటి మడ్డీ లక్ష్మన్న ఇటీవల అనా రోగ్యంతో మరణించడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా గత 50 నెలల నుండి అర్హులైన నిరుపేద వికలాంగులను, అనాధలను, వృద్ధులను గుర్తించి సేవ సహాయక కార్య క్రమాలు,ప్రతి నెల నిత్యవసర సరుకులను ప్రతి ఒక్కరి సహకారంతో అందజేస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు, అనాధ వృద్ధ మహిళలకు గత 50 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతినెలా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం హర్షనీయమని,స్వామి వివేకానంద ట్రస్ట్, భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులను మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** కొయ్యలగూడెం మండలం అంకాలగూడెం గ్రామంలోని సురేష్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జేష్ఠ రామకృష్ణ చిన్న కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.?జేష్ఠ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసిన జగదీశ్వరి దంపతులు, నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సాగిన ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు గ్రామస్తులు పాల్గొని సందడి చేశారు. అతిథుల రాకతో ఫంక్షన్ హాల్ కిక్కిరిసిపోయింది.

## స్కానింగ్ సెంటర్లపై మరింత నిఘా పెంచాలి

**: డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బీ దేవి**

**లింగ నిర్ధారణ నిషేధ చట్ట(పిసి పిఎన్డిటి) అమలు కమిటీ తీర్మానం**




**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 07) :**జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా మరింత పటిష్టమైన నిఘా పెంచాలని పిసిపిఎన్ డిటి చట్టం అమలు సలహా కమిటీ తీర్మానించింది. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎంహెచ్వో డాక్టర్ ఈ .బి. దేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం-అనంతపురం జిల్లాలో అమలు అనే అంశంపై సమీక్ష జరిగింది. జిల్లాలో 188 స్కానింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయని , వీటిని వైద్య ఆరోగ్య బృందాలు తరచూ తనిఖీలు చేసి లింగ నిర్ధారణ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది. జిల్లాలో మరో 9 స్కానింగ్ సెంటర్లు కొత్తవి ప్రారంభించేందుకు, 12 కు రెన్యువల్ అనుమతి ఇచ్చేందుకు, మరో 20 స్కానింగ్ సెంటర్ల లో సిబ్బంది, యంత్రాల మార్పులకు సమావేశం ఆమోదం తెలిపింది. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భాలు జరగకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ ,వైద్యశాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషిచేసి వాటి తగ్గింపులో ముందుండాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, చిన్నపిల్లల వైద్య నిపుణులు రవికుమార్, ప్రభుత్వ గైనకాలజిస్ట్ ఇందిరా ప్రియదర్శిని, రెడ్ సంస్థ ప్రతినిధి అనిత, పెథాలజీ ప్రొఫెసర్ పూర్ణచంద్రశేఖర్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జయలక్ష్మి, నాగ శశిభూషణ్ రెడ్డి, విష్ణుమూర్తి, సురేందర్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు, డిపిహెచ్ఎన్ఓ ప్రమీల దేవి, లీగల్ కన్సల్టెంట్ సంధ్యారాణి డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, స్టాటిస్టికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఆరోగ్య విద్యాధికారి గంగాధర్, డెమో సిబ్బంది వేణుగోపాల్, ఆషా రాణి, , వెంకటేశ్వరరావు,కిరణ్, , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మన రెండు తెలుగు రాష్ట్రలో SIR నిర్వహణ, ఓటర్ ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి లేదంటే ఓటు కోల్పోయే అవకాశం సుమా!

**– రాజకీయ విశ్లేషకుడు – రామనాథ్ కంపమల్ల.**

**ప్రజా జ్యోతి బనగానపల్లె (ప్రతినిది )మార్చి = 7 :** త్వరలో మూడో విడత SIR (Special Intensive Revision) ప్రక్రియ దేశంలోని 22 రాష్ట్రాల్లో మొదలు కాబోతుంది అనేటువంటి వార్తల నేపథ్యంలో.గతంలో మొదట బీహార్ రాష్ట్రంలో తర్వాత రెండో విడత దేశంలోని 12 రాష్ట్రాల్లో SIR ప్రక్రియను ECI నిర్వహించడం మనందరికీ తెలిసిందే.ఈ SIR ప్రక్రియ మొదలైనటువంటి రోజు నుంచి కూడా దేశంలో ఈ SIR ప్రాక్టీస్ పైన అనేక రకాల చర్చలు భిన్నభిప్రాయాలు వాదనలు చూస్తున్నాం వాటిని నేపథ్యంలో ఈ ప్రక్రియ గురించి నా కోణంలో మీ ముందుకు.ఈ SIR ప్రక్రియ అనేటువంటిది దేశంలో ఇప్పటివరకు 1951 నుంచి 2004 ఎన్నికల వరకు దాదాపుగా 8సార్లు ఈ SIRప్రక్రియను ECI(Election Commission of India )నిర్వహించడం జరిగిందిఅనే సమాచారం ఇంకా చివరిసారిగా ఈ SIR ప్రక్రియ 2002-2004 మధ్యలో కూడా జరిగింది.ఈSIR ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశం ఏంటంటే మనకున్నటువంటి ఎలక్టరోల్ రోల్స్ రివిజన్ లేదా ఆడిట్ చేయడం.ఎలక్టరోల్ రోల్స్ లో ఉన్నటువంటి ఎంట్రీస్ అన్నిఖచ్చితమైనటువంటివా? లేక ఏమైనా లోపాలు ఉన్నాయా అనేటువంటి కోణంలో జరిగే ప్రక్రియనే ఈ SIR ప్రాక్టీస్.దాదాపు దేశంలో ఇప్పటివరకు నిర్వహించినటువంటి ఈ SIR ప్రక్రియ ద్వారా 50 కోట్ల పైగా ఓటర్లు ఈ సార్ ప్రక్రియ లో ఆడిట్ జరిగింది వాటి నుంచి దాదాపుగా మూడున్నర కోట్ల వరకు ఓట్లను తొలగించారు అనేటువంటిది మనకున్నటువంటి సమాచారం(దాదాపు 7 శాతం).ఆ తొలగించినటువంటి ఓట్లలో అనేక ఓట్లు డూప్లికేట్ ఓట్లు లేదా చనిపోయిన వారి ఓట్లు లేదా విదేశాల్లో ఉన్నటువంటి వారు లేదా ఇతర డాకుమెంట్స్ లేని కారణాల ద్వారా తొలగించడం జరుగుతున్నది.ఏప్రిల్ నెలలో తమిళనాడు మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో జరగబోయేటువంటి ఎన్నికల నేపథ్యంలో కూడా ఈ మధ్యనే అక్కడSIR ప్రక్రియ జరిగింది అక్కడ కూడా దాదాపుగా తమిళనాడులో 97 లక్షల ఓట్లు, పశ్చిమ బెంగాల్లో 63 లక్షల ఓట్లను ఈ ప్రక్రియ ద్వారా తొలగించడం మనందరికీ తెలిసిందే.ఈ మూడో విడతలో మన రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ SIR ప్రక్రియ నిర్వహించబోతున్నారు దాదాపు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 7.3 కోట్ల పైన ఓటర్లు ఉన్నారు. ఈ SIR ప్రక్రియ ద్వారా దాదాపుగా ఎంత లేదనుకున్న ఒక 10% వరకు ఓట్లు తొలగించేటువంటి అవకాశం ఉండొచ్చు అనేటువంటి అంచనాలు మనకు కనపడుతున్నాయి అంటే దాదాపుగా రెండు రాష్ట్రాల్లో కలిపి 70 లక్షల ఓట్ల పైననే తొలగించేటువంటి అవకాశాలు ఉన్నట్లు ఒక ప్రాథమిక అంచనాగా మనకు తెలుస్తుంది.ఇంకా రాజకీయంగా ఈ SIR ప్రక్రియ పైన దేశంలో అనేక ఆరోపణలు అనేక విమర్శలు కూడా చూస్తున్నాం SIR ప్రక్రియకు మేము వ్యతిరేకం కాదు కానీ ఇంత తొందరగాSIR ప్రక్రియ చేపట్టాల్సినటువంటి అవసరం ఏముంది ఈ ప్రక్రియ చాలా సున్నితంగామైంది కనుక పారదర్శకంగా, ఒక క్రమ పద్ధతిలో జరగాలికానీ ఇంత హడావుడిగా చేయాల్సినటువంటి అవసరం ఏమి వచ్చింది అంటూ ప్రధాన ప్రతిపక్ష అయినటువంటి కాంగ్రెస్ మరియు ఇతర విపక్షాలు మాట్లాడడం చూస్తున్నాం. మరొకవైపు ఈ SIR ప్రక్రియ ద్వారా అనేకమంది అర్హులైనటువంటి ఓటర్లను కూడా తొలగించడం జరుగుతుంది అనేటువంటి ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇక్కడ ఈ ప్రాక్టీస్ లో మనకు బిఎల్వోలు మరియు బిఎల్ఏలు, ఈఆర్వోలు తర్వాత డిస్టిక్ ఎలక్ట్రిక్ ఆఫీసర్ మరియు రాష్ట్రా సీఈఓ లు ఇలా చాలామంది పర్యవేక్షణలో జరుగుతూంది.ఈ SIR ప్రక్రియలో ముఖ్యంగా కీలకపాత్ర దీూా లది అంటే ఈ బిఎల్ఓ ల ద్వారా మనకు EF (Enumeration Form ) ఇస్తారు ఆ ఫామ్స్ లో మనము మన గత సమాచారాన్ని ఫిల్ చేసి తిరిగి వాళ్లకి ఇవ్వడం వాళ్ల ద్వారా ఆడిట్ జరిగి కొత్తగా ఎలక్ట్రోరల్ రోల్స్ అనేవి ప్రిపేర్ చేయబడతాయి.మొదట డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్స్ మనకు స్థానికంగా ఉన్నటువంటి జు=ా గారు మనకు అందుబాటులో ఉంచుతారు అందులో మనకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే మనము పైన డిస్టిక్ ఆఫీసర్ కి అప్పీల్ చేయవచ్చు తర్వాత స్టేట్ ఎలక్షన్ కమిషనర్ కూడా అప్పీల్ చేయవచ్చు ఇలా ఈ ప్రాసెస్ ఉంటుంది.ముఖ్యంగా ఇక్కడ దీూా తో పాటు స్థానికంగా మనకు దీూా లు కూడా ఉంటారు అంటే దీూా అనేటువంటి వ్యక్తి రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాబట్టి ఇతను కూడా ఈ ప్రక్రియలో పాల్గొనడం ద్వారా ఏవైనా ఈ యొక్క SIR ప్రాక్టీస్ లో లోపాలు ఉంటే కచ్చితంగా ఈ దీూా లు అధికారులును ప్రశ్నిస్తూ ఎలక్ట్రోరల్ రోల్స్ లో లోపాలు లేకుండా చూడాల్సినటువంటి బాధ్యత వీళ్లకు ఉంటుంది ముఖ్యంగా ఇక్కడ దీూా ,దీూా ల సమన్వయం చాలా కీలకము అనేది నా భావన.ఇంకా ఎవరైతే ఓటర్లు ఉన్నారో వాళ్లు కచ్చితంగా ఈ SIR ప్రాక్టీస్ జరిగేటప్పుడు వాళ్ళ కుటుంబ సభ్యుల ద్వారా లేదా వాళ్ళ బంధువుల ద్వారా లేదా వాళ్ళ గ్రామస్తుల ద్వారా మన సమాచారాన్ని ఆ ఫామ్స్ లో నింపి ఆ ఫామ్స్ ను వాళ్లకు సరైన సమయంలో అందించాల్సి ఉంటుంది లేనియెడల కచ్చితంగా వాళ్ళు మనల్ని మైగ్రేటర్ ఓటర్ లేదా అందుబాటులో లేరని లేదా ఇతర కారణాలతో మన ఓటు తొలగించేటువంటి అవకాశాలుంటాయి కనుక ఈ SIR ప్రక్రియ మొదలైన తర్వాత కచ్చితంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని తమ ఓటును కాపాడుకోవాలని మరియు కొత్త వారు నమోదు కూడా చేసుకోవాలి అని నా సూచన.మనదేశంలో మొదటిసారి 1951 లో సార్వత్రిక ఎన్నికలు జరిగిన రోజు మన దేశ జనాభా దాదాపుగా 36 కోట్లు మరియు ఓటర్ల సంఖ్య 17 కోట్లు ఉండేవి ఆ రోజుల్లో మన దేశంలో అక్షరాస్యత శాతం కేవలం 15 శాతమే అలాంటి సందర్భంలోనే ఎన్నికలను ఎంతో సమర్థవంతంగా నిర్వహించినటువంటి నేపథ్యం మన సొంతం.నేడు దాదాపుగా దేశంలో 96 కోట్ల మంది ఓటర్లు దేశ జనాభా 140 కోట్లు, ఎంతో సాంకేతికత అభివృద్ధి చెందింది మరియు అక్షరాస్యత 78 శాతం ఉన్నా కూడా ఎన్నికల నిర్వహణ పైన అనేక నీలినీడలు అనేక అనుమానాలు వ్యక్తం చేయడం చూస్తున్నాం కనుక ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏ కార్యక్రమాలు తీసుకున్నా కూడా ఆ కార్యక్రమాలను ఎంతో నిజాయితీగా మరియు నిబద్ధత తో నిర్వహించాల్సి ఉంటుంది.సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల కమిషన్ పైన ఆరోపణలు నిత్యం చూస్తున్నాం ముఖ్యంగా 2024 ఎన్నికల ఫలితాలు తర్వాత ఈ అంశాలు తారాస్థాయికి చేరడం ఒకవైపు తెల్సిందే కాబట్టి ఎన్నికల కమిషన్ ఏ కార్యక్రమాలు తీసుకున్న వాటిని ఎంతో నిబద్ధతగా మరియు నిజాయితీగా చేయాలి అనేటువంటి చర్చ ఒకవైపు ఉంది కనుక ఇలాంటి సమయంలో SIR= ప్రక్రియ చాలా కీలకము అనే భావన.సాధారణంగా ఎవరైతే ఓటు హక్కు ఉంటుందో వాళ్ల పేరు ఖచ్చితంగా ఎలక్ట్రోరల్ రోల్స్ లో ఉంటేనే వాళ్ళు ఓటు హక్కుకు అర్హులు కనుక ఇలాంటి అంశాలు చాలా సున్నితమైనవి ముఖ్యంగా ప్రజాస్వామ్యంలో ఓటు అనేది చాలా కీలకం కాబట్టి ఈ ప్రక్రియ చాలా నిజాయితీగా జరగాలి మరియు ఇతర రాజకీయ పక్షాల నుంచి గాని సమాజం నుంచి ఏవైనా అనుమానాలు వచ్చినప్పుడు వాటిని కచ్చితంగా ECI ఆన్సర్ చేయాలి అన్నీ డాకుమెంట్స్ సరైన సమయంలో పబ్లిక్ డోమైన్ లో పెట్టాలి అనేది నా భావన.



# చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ “వజ్ర ప్రహార్” లో భాగంగా మెగా కార్డన్ డే

**చింతూరు మార్చి 7 ప్రజాజ్యోతి :** రాష్ట్ర డి జి పి.హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు ఈగల్ చీఫ్ ఐ జి పి.ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో పోలవరం జిల్లా ఇంచార్జి ఎస్పి అమిత్ బర్దార్ ఆధ్వర్యంలో చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్, చింతూరు ఇంచార్జి సీఐ కన్నప రాజు, ఎస్సై పేరూరి రమేష్ ఈగల్ టీం , స్టేషన్ సిబ్బంది,ఎ యన్ యస్ సిబ్బంది సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ‘ఆపరేషన్ వజ్రప్రహార్’ లో భాగంగా, చింతూరు ఎస్టి కాలనీ, మెడికల్ కాలనీ,లో శనివారం మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి.ఈ మెగా ఆపరేషన్ను చింతూరు ఎ ఎస్పి బొడ్డు హేమంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్ ఈగల్ టీమ్ లు కలిసి గుర్తించిన హాట్స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, విద్యార్థుల హాస్టళ్లు, పీజీ నివాసాలు, చిన్న లాడ్జిలు, ఖాళీ భవనాలు, బస్ స్టాండ్లు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు.ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్లో భాగంగా మొత్తం 20 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు, అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు.






**ఈ ఆపరేషన్లో భాగంగా,:** 120 మంది వ్యక్తులను ఫింగర్ ప్రింట్ డివైజ్ ద్వారా చెక్ చేసి పాత నేరాల గురించి వెరిఫై చేశారు.వారి యొక్క వాహనాలను తనిఖీ చేశారు.డ్రోన్ ద్వారా అనుమానాస్పద ప్రదేశాలను ఏరియల్: సర్వే చేశారు.సరైన పత్రాలు లేని 11 వాహనాలను గుర్తించారు.రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి “ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ’ నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా ‘ఆపరేషన్ వజ్రప్రహార్” కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని చింతూరు పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఏఎస్ఐ లు మల్లికార్జున్, దొర, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది, ఏఎన్ఎస్ పార్టీ పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు


## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ.

**శిరివెళ్ళ మార్చి 07 ప్రజా జ్యోతి న్యూస్ :** దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోనివందలాది మంది విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ.శిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ హుస్సేన్ మరియు సచివాలయడిజిటల్ అసిస్టెంట్ సురేష్, హెచ్ఎం జానకి చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులను లను పంపిణీ చేశారు.దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగ మల్లేశ్వర్ రెడ్డి తరఫున వీరారెడ్డి పల్లె హై స్కూల్లో పాఠశాలలోని 20మంది విద్యార్థులతోపాటు ఆయా జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్నటువంటి వందలాదిమంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగిందని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రశాంతమైన వాతావరణంలో కృషి పట్టుదలతో ఇష్టపడి చదువుతూ ఉత్తమ మార్కులు సాధించాలని సోషల్ వెల్ఫేర్ హుస్సేన్ మరియు డిజిటల్ అసిస్టెంట్ సురేష్ పిలుపునిచ్చారు.పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇది ఒక ప్రోత్సాహకర బహుమతిగా భావించి పోటీపడి చదివి అధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు మరియు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని హెచ్ఎం జానకి సూచించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ మంచిగా చదివి పరీక్ష ప్యాడ్ల కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అనే ఉద్దేశంతో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ఈటుకూరు వెంకట్ ఈ ప్యాడ్లు దాతల సహాయ సహకారాలతో అందజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్య క్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లే శ్వర రెడ్డి మరియు కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగ శేఖర్, ప్రభాకర్, యాగంటి సుడు, విజయలక్ష్మి, లింగమయ్య, రేణుకా దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పసలూరు గ్రామంలో ఆర్డీఎస్ఎస్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్






**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 07) :** అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలంలోని పసలూరు గ్రామంలో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పథకం పనులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. శనివారం పసలూరులో జిల్లా కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడి ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా వారికి కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు (గ్రాశీశ్రీవం) మరియు డిటిఆర్ లను ఏర్పాటు చేసే సమయంలో ఏపీఎస్పీడిసిఎల్ అధికారులకు సహకరించాలని గ్రామస్థులకు సూచించారు. అదేవిధంగా పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా వినియోగదారులకు కలిగే ప్రయోజనాల గురించి వారికి అవగాహన కల్పించారు. శిర్డీసాయి ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య తేదీకి అనుగుణంగా మిగిలిన పనులను పూర్తి చేయడానికి అదనంగా కనీసం 90 బృందాలను (ఎఫ్ఎష్టవం) ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.వి.రమేష్ మరియు శ్రీకాంత్ రెడ్డి, ఏఈ మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలో అంగన్ వాడి కేంద్రంను, ప్రైమరీ స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రంలో వయసుకు తగ్గ ఎత్తు, బరువు పిల్లలు ఉన్నారా లేదా అని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం అందజేస్తున్నారా అంటూ ఆరా తీశారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మంచి భోధన అందజేయాలన్నారు

# దశాబ్దాల కల సాకారం స్మశానవాటికలో షెడ్డు నిర్మించిన సర్పంచ్ చిర్రి జగదంబ

దశాబ్దాలుగా ఎంతోమంది నాయకులు మారినా పరిష్కారం కాని సమస్యను త్వరితగతిన పూర్తి చేసినందుకు కాలనీ పెద్దలు,
మహిళలు మరియు యువత సర్పంచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** రామన్నపాలెం గ్రామ ప్రజల దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం లభించింది. జీలుగుమిల్లి మండల పరిధిలోని రామన్నపాలెం ఎస్సీ కాలనీలో అంత్యక్రియల సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను గమనించిన స్థానిక సర్పంచ్ చిర్రి జగదంబ, తన ఉదారతను చాటుకున్నారు. సొంత నిధులు రూ. 2 లక్షలు వెచ్చించి స్మశానవాటికలో పక్కా షెడ్డును నిర్మించి కాలనీ వాసుల కష్టాలను తీర్చారు.

**సమస్య తీవ్రత – సర్పంచ్ చొరవ :** గత ఎన్నో ఏళ్లుగా రామన్నపాలెం ఎస్సీ కాలనీ ప్రజలు అంత్యక్రియల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు పడేవారు.

**వేసవిలో:** భానుడి ప్రతాపానికి తలదాచుకోవడానికి చోటు ఉండేది కాదు.

**వర్షాకాలంలో:** అకాల వర్షాల వల్ల అంతిమ సంస్కారాలు నిర్వహించడం నరకప్రాయంగా మారేది.అనేకమంది నాయకులు మారినా పరిష్కారం కాని ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ జగదంబ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేంకు యుద్ధప్రతిపాదికన ఈ రేకుల షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు.




**గ్రామస్తుల హర్షం :**ఎన్నికల హామీలను నెరవేరుస్తూ, ప్రజల ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్న సర్పంచ్ పనితీరు పై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువత సర్పంచ్ జగదంబను ప్రత్యేకంగా అభినందించారు. "చనిపో యిన వారికి చివరి వీడ్కోలు పలికే సమయంలో కూడా పడరాని పాట్లు పడేవాళ్లం. మా కష్టాన్ని గు ర్తించి, సొంత నిధు లతో ఈ షెడ్డు నిర్మించిన సర్పంచ్ గారికి మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం."
**--- గ్రామస్తులు, రామన్నపాలెం :** ఈ కార్యక్రమంతో సర్పంచ్ జగదంబ ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను చాటుకోవడమే కాకుండా, మానవత్వాన్ని కూడా నిరూపించు కున్నారని స్థానికులు కొనియాడుతున్నారు.

# ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ముక్తకంఠంతో ఖండించండి


:సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్

**గుంతకల్లు మార్చి 7 (ప్రజా జ్యోతి):** ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి అన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక బీటీ పక్కిరప్ప భవనంలో సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్,ఎం,డి, గౌస్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, అడిషనల్ కాజీ సత్తార్ సాబ్, అంజుమాన్ నాయకులు వలి సాబ్, మైనార్టీ నాయకులు గుజిరికాజా, ఫ్రూట్ మస్తాన్, సీఎం ఫిరోజ్, పజులు,అబ్దుల్ భాసీద్, ఆర్ డి జి.భాష, ఫిరోజ్, నూర్ నిజామీ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. గోవిందు, వీరభద్ర స్వామి, రూరల్ మండల కార్యదర్శి రాము రాయల్,సిపిఐ నాయకులు మురళీకృష్ణ, రామాంజినేయులు యాదవ్, దేవేంద్ర,పి. సి. కుల్లాయప్ప, ఉమర్,దాసరి శ్రీనివాసులు, దౌల,గద్దం బాషా,పుల్లయ్య, షబ్బీర్, గురుస్వామి, డి. ఫరూక్, సూరి, అక్తర్ బాషా సిపిఎం నాయకులు మారుతి, డి వై ఎఫ్ ఐ. సూరి ఆటో అంజి లు మాట్లాడుతూ.ఈ పవిత్ర రంజాన్ మాసంలో కూడా పెద్ద ఎత్తున పాల్గొని ముక్తకంఠంతో ఇరన్ పై ఇజ్రయిల్ అమెరికా చేస్తున్న దాడులను అఖిల పక్షం ఆధ్వర్యంలో ఖండిస్తు న్నాం అన్నారు. అమెరికా 80 దేశాలలో 750 ఆయుధ స్థావరాలను ఏర్పాటు చేసుకు ని, తమ వద్దున్న ఆయుధాల ను అమ్ముకోవడం కోసం దేశా నికి, దేశానికి మధ్య యుద్ధ ధోరణి పెంచే విధంగా ఉసిగొలు పుతూ యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నా రునీ మండిపడ్డారు.ఇరాన్ లోని పాఠశాలలోని 170 మంది విద్యార్థునీలా పైన అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు బాంబులతో సామూహిక హత్యలు చేశారు. ఈ ప్రపంచం లో అంత మందిని చంపినా కూడా శిక్షించరా.?నీ అన్నారు. ఇరాన్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆధిపత్యంలోకి తీసుకోవడానికి ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని సృష్టించి ఇరాన్ దేశాన్ని అతలాకుతలం చేస్తున్నారునీ అన్నారు. అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత ట్రంపు వ్యవహారి శైలు చూస్తుం టే కోతి కి కొబ్బరి చిప్ప దొరికితే ఏ విధంగా వ్యవహరిస్తుందో ఆ రీతిలో వ్యవహరిస్తున్నాడునీ దుయ్యబట్టారు.భారతదేశం కి రష్యా నుండి చమురు తీసుకో వడానికి అనుమతులు ఇవ్వ డానికి ట్రంప్ కి ఏం అధికారా లు ఉన్నాయినీ అన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇరాన్ దేశాధ్యక్షులైన ఖమేనిని అతని కుటుంబ సభ్యుల్ని హత్య చేస్తే ఎందుకు నోరు మెదపలేదు.ఎప్స్టీన్ ఫైల్స్ భయంతో భారతదేశాన్ని అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ కి తాకట్టు పెట్టిన మోడీ. అమెరి కా వద్ద ఉన్న ఆయుధాల్ని అమ్ముకొని సొమ్ము చేసుకునే దానికోసం ఇరాన్ పై ఇంకా నెల రోజులు దాడులు చేయాలని భావిస్తున్న అమెరికా అధ్యక్షు డు ట్రంప్.ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా దాని ప్రభావం వలన ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతా యినీ నిరుద్యోగం పెరుగుతుం దినీ వాతావరణం కాలుష్యం చెంది విష జ్వరాలు విషవ్యా ధులు ప్రపంచంలో ప్రజలకు వ్యాపించే ప్రమాదం ఉన్నదినీ అన్నారు. ఆయా దేశాల యందు ఉన్న ఖనీజ సంపద, చమురు నిక్షేపాలు, తదితర విలువైన సంపదను కొల్లగొట్ట డానికి అమెరికా దేశాధ్యక్షుడు ట్రంప్ యుద్ధాలను ప్రేరేపించడ ము దేశ అధ్యక్షుడు చంపడం తలుచుగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడు అందులో భాగమే లిబియా పైన, వెనిజు లా అధ్యక్షుని కిడ్నాప్ చేయడం. ఇరాన్ దేశ నాయకుడు ఖమేని ని హతమార్చడం లాంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతున్నాడునీ అన్నారు. అంతర్జాతీయ సూత్రాలకు తినోదకాలిచ్చి ఉల్లంఘనలకు పాల్పడుతు న్నాడు. ఇరాన్ వద్ద ఉన్న చమురు నిలువలను ట్రంప్ కబంధ హస్తాలు లోకి తీసుకోవాలని ప్రయత్నాన్ని మానుకోవాలినీ అన్నారు. యుద్ధం చేయడానికి బాంబు లలో వాడేటటువంటి విషతుల్యమైన వాయువులు ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణం దెబ్బతిని అనేక మంది ప్రజలకు వైరస్ లు సోకే ప్రమాదం ఉందినీ అన్నారు.యుద్ధం వద్దు శాంతి ముద్దు అని ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ గుంతకల్లు అఖిలపక్షం ఆధ్వ ర్యంలో ఈనెల 13వ తేదీ శుక్రవారం చేస్తున్న పెద్ద ఎత్తున జరిగే శాంతి ర్యాలీని జయప్ర దం చేయండినీ పిలుపునిచ్చారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


బాపూజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం
వివిధ వేషధారణల్లో అలరించిన విద్యార్థినిలు



**హోళగుంద, మార్చ్ 7, ప్రజా జ్యోతి న్యూస్ –** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,సమానత్వం, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు సాగాలని శ్రీ బాపూజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరెస్పాండెంట్ లక్ష్మన్న ఆకాంక్షించారు.మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో శనివారం విద్యార్థులతో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు తమ లక్ష్యాలను తెలియజేస్తూ భారతదేశంలోని వివిధ సంస్కృతుల, వృత్తుల సంబంధిత వేషాధారణాలతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మన్న మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, నేటి బాలలే రేపటి పౌరులుగా రాబోయే తరంలో ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. నేటి ప్రపంచంలో మహిళలపై దౌర్జన్యాలు, అత్యాచారాలు, లింగ వివక్షత అవమానాలు చాలా జరుగుతున్నాయని, వీటన్నింటినీ ఎదుర్కొని మహిళలు ధైర్యంగా నిలబడాలని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రావతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని బాగా చదువుకుని గొప్ప స్థాయిలో ఉండాలని, ఈ దేశానికి సేవ చేయాలని,అన్ని సమస్యలని ధైర్యంగా ఎదుర్కొని ముందుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు.
జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్.
జనసేన మండల ప్రెసిడెంట్ తోట రవి .
టీడీపీ మండల ప్రెసిడెంట్ పారేపల్లి రామారావు.
సొసైటీ ప్రెసిడెంట్ దుగ్గిన శ్రీనివాస్.





**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** కొయ్యలగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు జేష్ఠ రామకృష్ణ ద్వితీయ కుమారుడి వివాహ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.?వధూవరులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, అన్యోన్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో కూడిన నూతన జీవితం అందరికీ ఆదర్శంగా నిలవాలని, వధూవరులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.
ఈ వివాహ వేడుకలో
గన్ని వీరాంజనేయులు అప్కాబ్ చైర్మన్,
గడ్డమనగు రవికుమార్ జనసేన జిల్లా కార్యదర్శి,
తోట రవి జనసేన మండల ప్రెసిడెంట్,
మాదేపల్లి శ్రీనివాస్ జనసేన టౌన్ ప్రెసిడెంట్,
పారేపల్లి రామారావు టీడీపీ మండల ప్రెసిడెంట్,
దుగ్గిన శ్రీనివాస్ సొసైటీ ప్రెసిడెంట్,
పారేపల్లి నరేష్, మన్నిడి సాయిబాబా, మట్టా శ్రీనివాస్ తదితర కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బనగానపల్లె నియోజకవర్గంలో రేషన్ బియ్యం జోరుగా వ్యాపారం

**బనగానపల్లె (ప్రతినిది)ప్రజా జ్యోతి మార్చి= 07 :** గతంలో ( రేషన్ బియ్యం) అధిక సంఖ్యలో రేషన్ బియ్యం మాఫియా, రాష్ట్రాలకు, విదేశాలకు చేరవేస్తూ లక్షల గడించారు. గత ప్రభుత్వంలో రేషన్ బియ్యాన్ని (పోర్టు) స్టీమర్ లో నిలువ చేసిన బియ్యమును జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు లక్షల క్వింటాల బియ్యం పట్టుకోవడం జరిగింది. నిరుపేదల కడుపునింపటానికి కేంద్ర రాష్ట్రాలు కృషి చేస్తుంటే. రేషన్ మాఫియా అక్రమ రవాణా రైస్ మిల్లర్స్, మరియు రైస్ గిడ్డంగుల కు తరలిస్తున్న విజిలెన్స్ అధికారులు డ పోలీసులు, పట్టించుకోలేదు. కొంతమంది రైస్ మిల్లర్లు ఈ రేషన్ బియ్యాన్ని సన్నబియంగా మార్చి తిరిగి ప్రజానీకానికే ఎక్కువ డబ్బుకు అమ్మి కోట్లు గడించారు.ఇప్పుడు కూడా రేషన్ బియ్యం, మాఫియా దందా జరుగుతూ నే ఉంది. సంబంధింతా అధికారులు , విజిలెన్స్ అధికారులుడపోలిసులు నిర్లక్ష్యంవహించడం లో.ఈ కూటమి ప్రభుత్వంలో ఇలాంటి రేషన్ బియ్యం దందాలు జరగకుండా సంబంధిత అధికారులు డ విజిలెన్స్అధికారులను చూడాలని, బిజెపి గిరిజన సమాఖ్య నాయకుడు కాలింగిరి రాముడు రేషన్ బియ్యం సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్న ను. ఇలాంటి మరల రేషన్ బియ్యం అక్రమాలకు రిపీట్ కాకుండా చూడాలని కోరుకుంటూ ఈకార్యక్రమంలో బి జే పి నాయకులు పాల్గోన్నారు

# కాకినాడ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :** ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ దాడిశెట్టి రాజా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ శ్రీ ముద్రగడ గిరిబాబు మరియు జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గాల ఇంచార్జిలు పాల్గొని మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీ దాడిశెట్టి రాజా మాట్లాడుతూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు.గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 'దిశ యాప్' ద్వారా మహిళలకు అత్యున్నత రక్షణ కల్పించామని, మహిళా భద్రతకు పెద్దపీట వేశామని ఆయన గుర్తు చేశారు.మహిళల గౌరవం, రక్షణ కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. అదేవిధంగా కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేడు పైడిగూడెంలో హ్యాండ్‌లూమ్ వీవింగ్ ప్రోగ్రాం శంకుస్థాపన

ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

పాల్గొననున్న ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్,ఎస్టీ కమిషన్ సభ్యురాలు జి. సునీత



**కూనవరం, మార్చి 07 (ప్రజాజ్యోతి):** కూనవరం మండల పరిధిలోని పైడిగూడెం గ్రామంలో హ్యాండ్‌లూమ్ వీవింగ్ (చేనేత మగ్గాల) ప్రోగ్రాం శంకుస్థాపన కార్యక్రమం ఈరోజు (ఆదివారం మార్చి 08) సాయంత్రం 4:30 గంటలకు ఘనంగా నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ మేరకు కూనవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు ఒక ప్రకటనలో వివరాలను తెలియజేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేయనున్నారు. గౌరవ అతిథులుగా సంయుక్త కలెక్టర్ మరియు చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభం నొఖ్వాల్ (ఐఏఎస్), రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు జి. సునీత పాల్గొననున్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా ఈ కార్యక్రమం కీలక అడుగు కానుంది. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీలకు చెందిన నాలుగు మండలాల అధ్యక్షులు, వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని భాస్కర్ రావు కోరారు. బూత్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి ఈ శంకుస్థాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ఈ సామాజిక అభివృద్ధి కార్యక్రమానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విచ్చేసి విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఉత్సాహం

సిక్స్ కొట్టిన ప్రతి బ్యాట్స్‌మన్‌కు రూ.116 బహుమతి




**కూనవరం, మార్చి 07 (ప్రజా జ్యోతి):** కూనవరం పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించబడుతున్న కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆసక్తికరంగా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్‌లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో సిక్స్ కొట్టిన ప్రతి బ్యాట్స్‌మన్‌కు ఒక్కో సిక్స్‌కు రూ.116 చొప్పున నగదు బహుమతి అందజేశారు. ఈ బహుమతులను దాసరి ఏసు రాయల్ బిర్యాని హోటల్ యజమాని మారపాక శీను స్వచ్ఛందంగా అందించి ఆటగాళ్లను ప్రోత్స హించారు. ఆయన చేసిన ఈ ప్రోత్సాహక కార్యక్రమంతో మ్యాచ్ మరింత ఉత్కంఠ భరితంగా మారింది. సిక్స్‌లు కొట్టిన ఆటగాళ్లకు వెంటనే నగదు అందజేయడంతో ప్రేక్షకు లు, క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మారపాక శీను మాట్లాడుతూ గ్రా ఓమీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ బహుమతులు అంద జేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. మ్యాచ్‌ను వీక్షించేందుకు క్రీడాభిమానులు హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు.

# చక్రస్నాన ఉభయం.. స్వామివారి అనుగ్రహం

- వైభవోపేతంగా ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి చక్నస్నానం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు
- ఆధ్యాత్మిక శోభతో పులకించిన కొండ బిట్రగుంట



**మార్చి 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** కలియుగ దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి చక్రస్నాన ఉభయం స్వామివారి అనుగ్రహంతోనే సాధ్యమైందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు అన్నారు. కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు ఉదయం స్వామివారికి అంగరంగ వైభవంగా స్నపన తిరుమంజనం, చక్రస్నానం జరిగాయి. ముందుగా స్వామి వారి కోనేరు వద్దకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు అర్చకులతో కలిసి చక్రతాళ్వారుకు కోనేరులో చక్ర స్నానం చేశారు. గోవింద నామ స్మరణల మధ్య కోనేరు ప్రాంగనం మార్మోగిపోయింది. అనంతరం కొండపై స్వామివార్లను వేమిరెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదాశిర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకటేశ్వర స్వామి వార్లకు చక్ర స్నానం మా చేతులమీదుగా నిర్వహించడం అదృష్టమన్నారు. ఇక ప్రతి బ్రహ్మోత్సవాల్లో చక్ర స్నానం ఉభయం తాము నిర్వహిస్తామన్నారు. చోళుల కాలం నాటి కోనేరును బాగు చేసి నిర్మించడం గొప్ప వరమని చెప్పారు. ఇది మాకు స్వామి వారి అనుగ్రహమని చెప్పారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషముగా ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, ఈవో అరవ రాధాకృష్ణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో మహిళలు కీలకం

శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం



**గుంతకల్లు మార్చి 7 (ప్రజా జ్యోతి):** మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతూ, సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని వక్తలు అన్నారు. శనివారం స్థానిక శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాల కరస్పాండెంట్ కేసీ హరి కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గైనకాలజిస్ట్, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సరోజమ్మ పాల్గొని మాట్లాడారు. సమాజాభివృద్ధి లో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు విద్య, ఆరోగ్యం, స్వయం సాధికారత కల్పించడం ద్వారా దేశం మరింత అభివృద్ధి చెందుతుం దని ఆమె అన్నారు. మనిషి జీవితంలో మహిళ పాత్ర వెలకట్టలేనిదని, మహిళను గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నా రు. మహిళలు ఆత్మవిశ్వాసం తో ముందడుగు వేసినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు నేటి సమాజంలో మహిళలు చైత న్యవంతులు కావాలన్నారు . మహిళలు సవాళ్లను స్వీకరిం చి ఇతరులకు స్ఫూర్తి కలిగించే లా జీవించాలన్నారు. మహిళ అభ్యున్నతితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అంటూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోవాలని ఆమె పిలుపునిచ్చారు. కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చాటిన అతివలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల న్నారు. భారతీయ సమాజం లో స్త్రీకి పూర్వం నుండి మంచి గౌరవము ఉందని, కుటుంబా న్ని తీర్చేదిద్దడం నుంచి దేశాన్ని పాలించే వరకు మహిళల పాత్ర కీలకమని, మహిళల ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధ మని పేర్కొన్నారు. కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగ పూరితమైందని వెల్లడించారు. మానవజాతికి మహిళ ఒక వరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి బండారు అశ్వర్థ మ్మ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు, కళాశాల మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ వెంకటసు బ్బమ్మ మాట్లాడారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిం చిన వివిధ పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహు మతులను ప్రధానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సరోజమ్మను ఘనంగా సన్మానించారు. కళాశాల యాజమాన్యం కళాశాలలోని మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు డాక్టర్ శ్రావణి, డాక్టర్ సుభాషిని,సువర్ణ దేవి భారతి,మై మూన్, సౌజన్య, లాస్య, వైశాలి,వరలక్ష్మి, అధ్యాపకులు టి. వెంకట రమణ, బసెట్టి క్రిష్టయ్య, చంద్రశేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పని హక్కు రక్షణ కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం వైయస్ షర్మిల

ప్రజా జ్యోతి – చింతలపూడి




ఉపాధి హామీ పథకం వైస్సార్ ఆశయాల నుంచి పుట్టిన పథకం,ఆనాడు గ్రామాల్లో కరువును, వలసలను తగ్గించింది,ఆకలి చావులు గ్రామాల్లో తగ్గాయి,కరువు పనితో గ్రామాలు అభివృద్ధి జరిగాయి,చేసుకోవడానికి పని ఉండేది అనే భరోసా ఏర్పడింది,పేదల కడుపు నింపే ఉపాధిపై బీజేపీ కుట్రలు చేసింది,పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని చూస్తున్నారు,బీజేపీ అధికారంలో వచ్చాక ఉపాధిలో ఊపిరి తీశారు, మన్రేగా పథకాన్ని కావాలని చంపుతున్నారు,కొత్త చట్టం తెచ్చి గ్రామాల్లో ఉపాధి లేకుండా చేశారు,ఎవీ +– =ూవీ + చట్టం అక్రమ చట్టం,మన్రేగా కింద గ్రామంలో ఏం పని కావాలో గ్రామ సభలు నిర్ణయించేవి వంద రోజులు పని గ్యారంటీ పురుషులకు , మహిళలలు సమాన వేతనం,పని అడిగిన పది హేను రోజుల్లో పని కల్పించాలి,ఉపాధి హామీ పథకంలో కాంట్రాక్టర్లకు ఎంట్రీ లేదు,ఎవీ +– =ూవీ + చట్టంలో అన్ని తొలగించారు,పనుల నిర్ణయాధికారం గ్రామసభల నుంచి తొలగించారు,గ్రామాల్లో జరిగే పనులకు ఢిల్లీ నుంచి నిర్ణయిస్తారట,మన గ్రామంలో రోడ్డు అవసరం ఉంటే అది కేంద్రంలో ఉన్న పెద్దలకు ఎం తెలుస్తుంది,=ూవీ + చట్టంలో మళ్లీ కాంట్రాక్టర్లను తీసుకొచ్చారు,పనులను కాం ట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు,ఉపాధి హామీ శ్రామికులను కాంట్రాక్టులకు లేబర్ సప్లయ్ చేసే వ్యవస్థగా మారుస్తు న్నారు,నూట ఇరవై ఐదు రోజుల పని కల్పన అనేది బూట కం,కాంగ్రెస్ తెచ్చిన చట్టాన్ని బీజేపీ నీరుగార్చింది,మన్రేగా కింద సగటున యాభై రెండు రోజులు కూడా పని ఇవ్వలేదు,బీజేపీ అధికారంలో వచ్చాక ఉపాధి హామీ పథకానికి కాళ్ళు చేతులు నరి కారు,=ూవీ + చట్టం రాష్ట్రా లకు పెనుభారం,రాష్ట్రాల నెత్తిన 40 శాతం భారం మో పారు,మన్రేగా కింద రాష్ట్రం మీద పది శాతం మాత్రమే భా రం పడేది,కేవలం ఐదు వం దల కోట్లు సర్దితే సరిపో యేది,ఇరవై వేల కోట్ల రూపా యల పనులు రాష్ట్రం లో జరిగేవి,=ూవీ + చట్టంలో 40 శాతం నిధులు భరించాలి అంటే 5 వేల కోట్ల భారం పడుతుంది,రాష్ట్రం ఇప్పటికే పన్నెండు లక్షల కోట్ల అప్పుల్లో ఉంది, ఏటా ప్రభుత్వం నడవాలి అంటే ఒక లక్ష కోట్ల అ ప్పులు తేవాలి,కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు,అప్పుల కుప్ప ఆంధ్రప్రదేశ్ లో ఉపాధికి ఐదు వేల కోట్లు ఇస్తారా,భారం పడే చట్టంపై టీడీపీ ఎందుకు మద్దతు ఇచ్చింది,వైసీపీ సైతం ఉపాధి చట్టంపై పోరాటాలు చేయడం లేదు,=ూవీ + చట్టంతో మోదీ అన్యాయం చేస్తుంటే జగన్ మౌనంగా ఉన్నారు,వైయస్సార్ ప్రారంభిం చిన పథకం అని జగన్ కి సోయి లేదు,తండ్రి ఆశయాల నుంచి పుట్టిన పథకాన్ని కాపాడాలని చిత్తశుద్ధి లేదు,జగన్ బీజేపీ కి దత్తపుత్రుడు గా మారారు,ఈ రాష్ట్రంలో మోదీ తీసుకొనే ఏ నిర్ణయమైనా బాబు , జగన్ , పవన్ నోరు మెదపరు,రాష్ట్రానికి భారం పడే నిర్ణయాలను వ్యతిరేకించరు,వీళ్ళకు రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు,బీజేపీ తీసుకునే ఏ నిర్ణయానికైనా గొర్రెల్లా తల ఊపుతున్నారు, రాజధాని లేదు. పోలవరం ప్రాజెక్ట్ అన్యాయం జరిగింది,పక్క రాష్ట్రాలకు అని ఉన్నాయి . మనకు మాత్రం చేతిలో చిప్ప ఉంది,చంద్రబాబు రాష్ట్రంలో ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదు,ఆరోగ్యశ్రీ కి మూడు వేల బకాయిలు పెట్టారు,ఫీజు రీయింబర్స్ పథకానికి ఆరు వేల కోట్ల బకాయిలు పెట్టారు మహిళలకు ఇస్తామని చెప్పిన పదిహేను వందల పథకం ఇవ్వలేదు రాష్ట్ర అభివృద్ధి జరగాలి అంటే మళ్లీ కాంగ్రెస్ అధికారంలో రావాలిఆనాటి వైయస్సార్ పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం

# బావి పూడికతీత పనులతో బయల్పడిన అద్భుతమైన పురాతన బావి కట్టడం

బయటపడిన సర్పాల విగ్రహమూర్తులు

గజ్జహల్లి ఈరన్న బావిలో ముమ్మరంగా పూడికతీత పనులు



**హోళగుంద, మార్చ్ 7, ప్రజా జ్యోతి న్యూస్ –** ఒకప్పుడు ఊరి ప్రజలు తాగునీరు, ఇత ర గృహ అవసరాలకు ఆధార పడ్డారు. అంతేకాకుండా ప్రతి ఏటా శ్రావణమాసంలో ఈ బావి వద్ద శ్రీ బావి ఈరన్న స్వామివారికి ఆంధ్ర ,కర్ణాటక నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడకు విచ్చేసి నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వ హిస్తారు.ఇలాంటి ప్రాముఖ్య త కలిగిన ఆ పురాతన బావి కాలక్రమేణ ప్రజలు వినియో గించుకోకపోవడంతో శిథి లా వస్థకు చేరుకొని బావి మొత్తం మట్టితో పేరుకుపోయింది. వివరాల్లోకెళితే హోళగుంద మండలంలోని గజ్జహళ్లి గ్రామంలోని ప్రాముఖ్యత కలిగిన పురాతన ఈరన్న బావిని దశాబ్దాల క్రితం ఆ గ్రామ ప్రజలు త్రాగునీరు మరియు ఇతర గృహ అవసరాలకు ఈ పురాతన బావి ఆధారంగా ఉండేది.అదేవిధంగా ఇక్కడే ఎంతో మహిమలు కలిగిన శ్రీ బావి ఈరన్న స్వామివారు వెలిశారని భక్తులు తెలుపుతున్నారు. అదేవిధంగా ప్రతి ఏటా మొహరం పండగలోని పీర్ల దేవుళ్ల నిమజ్జనానికి సైతం ఇదే బావి వద్ద వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. అయితే ఇలాంటి మహిమగల బావి గత కొన్ని సంవత్సరాలుగా మట్టితో పేరుకుపోవడంతో గత వారం రోజుల నుండి భక్తులు పూడికతీత పనులను మొదలుపెట్టారు.యంత్రాలతో బావిలోని పూడికను తోడుతున్నారు.ఈ పూడికతీత పనులలో మట్టిలో కూరుకపోయిన అద్భుతమైన పురాతన బావి కట్టడం బయటపడింది. ఈ పురాతన బావి కట్టడంలో సర్పాలకు సంబంధించిన విగ్రహమూర్తులు బయటపడ్డాయి.దీంతో భక్తులు ఆనంద ఆశ్చర్యానికి లోనై విగ్రహమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.అయితే శ్రీ బావి ఈరన్న స్వామి దర్శనానికి వెళ్లేందుకు సరైన దారి లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. స్వామివారి దర్శనానికి ప్రత్యేక దారి ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# మళ్లీ మొదలైన ఇసుక దందా

విజిలెన్స్ దాడులతో రెండు రోజులు ఉపశమనం








**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 7 :** మండలంలోని ఇబ్రహీంపేట గోదావరి నది తీరం నుంచి ఇసుక దందా ఇష్టారాజ్యంగా సాగుతుంది.ఆంధ్రా అంతట ఫ్రీ ఇసుక కావడంతో చూపంత తెలంగాణ వైపు మళ్ళింది.తెలంగాణలో ఇసుక కు డిమాండ్ ఉండటంతో దొడ్డి దారిన తరలించే ప్రయత్నాలు చేయడంతో గత రెండు రోజులు క్రితం ఇదే ర్యాంపులో విజిలెన్స్ దాడులు నిర్వహించారు.విజిలెన్స్ దాడులు చేస్తున్న రెండు రోజులు మాత్రమే కొంచెం ఉపశమనం లభించింది.మళ్లీ యధావిధిగా దందా కొనసాగే ప్రయత్నంచేస్తున్నారు. ఇబ్రహీం పేటకు కూత వేటు దూరంలో ఉన్నటువంటి తెలంగాణకు తరలిస్తే అక్కడి మ్యానేజ్ చేసుకుం టూ, ఆపేవారు లేరు,అడిగే వారు లేరు అనే విధంగా వ్యాపారం సాగుతుంది.ఇక రాత్రిపూట లారీలు బయలుదేరే సమయానికి లారీ ముందు రెండు ఎస్కార్ట్ వాహనాలు ఉండటం రూట్ క్లియర్ చేసుకుంటూ ఆంధ్ర సరిహద్దులు దాటించడం ఏం చెక్క నడుస్తుంది.మొన్న జరిగిన విజిలెన్స్ తనిఖీలో సొసైటీ ప్రెసిడెంట్ కి,రెవెన్యూ అధికారులకు విజిలెన్స్ అధికారులు గట్టి హెచ్చరికలు ఇచ్చి వెళ్లారు.మరలా ఇలాంటి అక్రమాలు జరగవు అంటూ స్టేట్మెంట్లు కూడా రెవెన్యూ వాళ్ళు రాసి ఇచ్చారు.అక్రమ రవాణా జరగకుండా దారి వెంబటే ట్రెంచ్ కూడా కొట్టించారు.మిషన్లు వెళ్లకూడదు,లారీలు వెళ్లకూడదు అనే నిబంధనలు ఇక్కడ ఏ మాత్రం పనిచేయడం లేదు.మళ్లీ తెర తొలగించి అసలు రూపం బయటపెడుతున్నారు.నిబంధనలు ఎన్ని ఉంటే మాకేంటి మా వ్యాపారం మాదే అంటున్న ఇసుకాసురులు.ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకే పరిమితం.కానీ ఇక్కడ సాయంత్రం ఆరు దాటాకే రవాణా జరుగుతుంది.అన్నీ అనుమతులు ఉంటే రాత్రి పూట పోవాల్సిన పనేంటి?అనుమతులు పేరుతో అక్రమాలు చేస్తున్నారంటూ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి ఊహించని రీతిలో తనిఖీలు ఉంటాయని సమాచారం.ఈ సారి తనిఖీలు చేస్తే ఏ శాఖ పై రాసునో,ఎవరి పై చర్యలు ఉండునో.ఖచ్చితమైన సమాచారం చేరాల్సిన వారికి చేరిందని సమాచారం. అక్రమాలు ఒకరివి, తిప్పలు వేరొకరివి.

# కూనవరంలో "మై టీడీపీ యాప్" ప్రచార హోరు

ప్రతి కార్యకర్త స్మార్ట్‌ఫోన్‌లో యాప్ తప్పనిసరి

పార్టీ సమాచారం ఇక క్షణాల్లో అందుబాటులోకి

**కూనవరం, మార్చి 7 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం కూటూరు గ్రామపంచాయతీ ముల్లూరు గ్రామంలో శనివారం ఈరోజు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తల ఆధ్వర్యంలో"మై టీడీపీ యాప్" ప్రచార కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు జరిగే పార్టీ కార్యక్రమాలు, అధికారిక ప్రకటనలు, కీలక సూచనలు కార్యకర్తలకు వేగంగా చరవేయడమే లక్ష్యంగా ఈ యాప్ రూపొందించినట్లు నాయకులు తెలిపారు. గ్రామంలోని ప్రతి టీడీపీ కుటుంబ సభ్యుడు తమ స్మార్ట్‌ఫోన్‌లో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. సాంకేతికతను వినియోగించుకుంటే పార్టీ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ కార్యకర్తలకు యాప్ ప్రయోజనాలను వివరించారు. పోస్టర్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సులభంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. యాప్ ద్వారా పార్టీ అధికారిక కార్యక్రమాలు, అధినేత సందేశాలు, సభ్యత్వ సేవలు, కీలక ప్రకట నలు ఒకే వేదికపై అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇప్పటికే పలువురు కార్యకర్తలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఇతరులకు అవగాహన కల్పించేందుకు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల కోశాధికారి సోమక సత్యనారాయణ మండల తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తుంగల కన్నారావు బూత్ ఇన్చార్జి తుంగల రాజేంద్ర సాయి గ్రామ కమిటీ అధ్యక్షులు షోడే నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు సేలం రాజేంద్రప్రసాద్ గ్రామ కమిటీ



ప్రధాన కా ర్యదర్శి సేలం సుబ్బారావు తుంగల శ్రీనివాసరావు సోమక లక్ష్మణ్ సొసైటీ డైరెక్టర్ సేలం సత్యం సేలం రమేష్ నాగుల శ్రీను మహిళలు అచ్చ ఆదిలక్ష్మి సింధిరం రమణమ్మ సోమక తిరుపతమ్మ తాళ్ల సరోజిని శ్రీధర్ స్వర్ణ, గ్రామ పెద్దలు నాయ కులు కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొన్నారు, చివరి గా ప్రతి టిడిపి కుటుంబ సభ్యులు మై టిడిపి యాప్ ను తప్ప కుండా డౌన్లోడ్ చేసుకొని పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని నాయకులు కోరారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా 'అనంత' శుభాకాంక్షలు

-- మహిళాభ్యున్నతే లక్ష్యంగా వైసీపీ ముందడుగు



**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 7) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షు లు అనంత వెంకటరామిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ, కుటుంబ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న మహిళలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. స్త్రీలు ఎక్కడైతే గౌరవింప బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, ఈ రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళల భద్రత, రక్షణ కోసం 'దిశ' వ్యవస్థను తెచ్చామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా మహిళలకే అందజేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. వైఎస్ఆర్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వంటి పథకాలన్నీ మహిళాభ్యున్నతి కోసం తెచ్చినవేనని తెలిపారు. పిల్లల్ని బడికి పంపే తల్లులకు 'అమ్మ ఒడి'తో పాటు విద్యాదీవెన, వసతిదీవెన పథకాలను సమర్థవం తంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలోని దాదాపు 31 లక్షల మంది మహిళలకు వారి పేరుమీదనే ఇళ్ల పట్టాలు అందజేశామని, డ్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న అప్పులకు సంబంధించి 'వైఎస్సార్ పావలా వడ్డీ' పథకం ద్వారా మొత్తం వడ్డీని ప్రభుత్వమే భరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్థికంగా చేయూతే కాకుండా లక్షలాది పేద కుటుంబాలలో వెలుగు నింపేందుకు వైసీపీ ఐదేళ్ల కాలంలో నవరత్నాల కింద ఏకంగా రూ.1,89,519 కోట్లను నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశామని తెలియజేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళల పేరిట పొదుపు సంఘాలలో ఉండే రూ.25,571 కోట్ల రుణాన్ని నాలుగు దఫాలుగా నేరుగా మహిళల చేతికి అందజేశామని పేర్కొన్నారు. కానీ నేడు చంద్రబాబు పాలనలో మహిళాసాధికారత, మహిళాభ్యున్నతి, మహిళల రక్షణ అనేవి మేడిపండు చందంగా మారిపోయాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో సాఫీగా అమలైన పథకాలను ఈ ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. బీసీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ పథకం ఊసే లేకుండాపోయిందని తెలిపారు. ఎన్నికల వేళ ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి రెండేళ్లు కావస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో అడుగు వేయాలని ఆకాంక్షించారు. మహిళాభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

– ఎమ్మెల్యే కూన రవికుమార్ నాయకత్వంలో శరవేగంగా మారుతున్న గ్రామాల రూపురేఖలు

– టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండలం రాపాక గ్రామంలో శివాలయం నుండి ఆర్.ఎం.బి రోడ్డు వరకు సీసీ రోడ్డు ,కాలువ పనులు 12 లక్షలు అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి ,సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్క గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గ్రామాల రూపురేఖలను మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు కొంచాడ సన్యాసి , కూటమి కార్యకర్తలు ,సుమల రామకృష్ణ , ముల్లు వెంకటేష్ , ముల్లు రాజేష్ పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో అజీమ్ ఛారిటీ తరుపున ఆర్థిక సాయం అందించిన అజాద్



**ప్రజాజ్యోతి – చింతలపూడి :** చింతలపూడి పట్టణానికి చెందిన షేక్ రిజ్వాన అనే మహిళ లంగ్స్ క్యాన్సర్ తో బాధ పడుతూ ఉంది.వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న మేరకు స్థానికులు చింతలపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు,జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్ అజాద్ దృష్టికి తీసుకు వెళ్ళారు.వెంటనే స్పందించిన అజాద్బాధితురాలికి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో తన నాన్న అజీమ్ షరీఫ్ పేరిట ఉన్న అజీమ్ ఛారిటీ తరుపూనపది వేల రూపాయలను లూరు రేంజ్ ఐ జి జి.వి.అశోక్ కుమార్,జిల్లా ఎస్ పి ప్రతాప శివ కిశోర్ ల చేతుల మీదుగా శనివారం చింతలపూడి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో అందజేశారు. పాత్రికేయులు సేవా కార్యక్రమంలో పాల్గొనడం అభినంద నీయం అని ఐ జి అశోక్ కుమార్,జిల్లా ఎస్ పి ప్రతాప శివ కిశోర్ లు అన్నారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎ ఎస్ పి . సుస్మితా, సిఐ క్రాంతి కుమార్,ఎస్సై లు సతీష్ కుమార్,వెంకన్న ,పాత్రికేయులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో రంజాన్ తోఫా

50 మంది దివ్యాంగుల కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ.



**మార్చి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** సాదక్ సైకిల్ మార్ట్ అధినేత సాదక్ చేతుల మీదుగా 50 వికలాంగ ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడుషాకీర్ హుస్సేన్ అలాగే సాదక్ సైకిల్ మార్ట్ అధినేత సాదక్ ఒక్కొక్క కిట్టు దివ్యాంగులకు ఇవ్వడం జరిగింది. ఈ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద హిందువులు ముస్లిం ఏ ఒక్కరు డబ్బు లేని కారణంగా ఈ వేడుకకు దూరం కాకూడదని గొప్ప మనసుతో ఆలోచించి దివ్యంగుల కుటుంబాలకు చేయూత 50 మంది కుటుంబాలకు సాదక్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వారికి ఎంతో ఉపయోగపడతాయని ,ఇటువంటి ప్రతి ఒక్కరూ చేపట్టాలని రంజాన్ మాసం పండుగ బాగా జరుపుకోవాలని షాకీర్ హుస్సేన్ ను అభినందిస్తూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ కిషోర్ అన్నలు ఇమామ్ హుస్సేన్, చాంద్ బాషా,
జాకీర్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల సంరక్షణకు ప్రభుత్వం బాధ్యత వహించాలి!

చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ.




**మార్చి 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న మహిళలపై హింస అత్యాచారాలను అరికట్టడానికి మహిళల హక్కులు పరిరక్షించడానికి ప్రభుత్వాలు బాధ్యత పడాలని చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ డిమాండ్ చేశారు. శనివారం చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక వేదవ్యాస డిగ్రీ కళాశాలలో కాలేజీ విద్యార్థినిల్లో ఒత్తిళు వేధింపులు, హింసను ఎదుర్కోవడంపై ఆత్మస్థైర్యం పెంపొందించే మార్గాలపై చర్చించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ మహిళలకు కాగితం మీద ఉన్న హక్కులు నిజజీవితంలో అమలు కావాలని ఆ బాధ్యత ప్రభుత్వాలదని ఐక్యరాజ్యసమితి నొక్కి చెప్పిందన్నారు. న్యాయ వ్యవస్థలో అత్యాచారాలు ఆస్తి హక్కులు సమాన వేతనం వంటి విషయాల్లో మహిళలపై వివక్ష కొనసాగుతుందన్నారు. న్యాయ వ్యవస్థ మహిళలకు అండగా ఉండాలని బాధితులకు సత్వర న్యాయం అందజేసే కృషి చేయాలని పిలుపునిచ్చిందన్నారు. మహిళల విద్య ఆరోగ్యం ఉపాధి పై పెట్టే పెట్టుబడే తిరిగి సమాజానికి గొప్ప అభివృద్ధిని ప్రసాదిస్తుందని అదే గివ్ అండ్ గైన్ అని తెలిపింది అన్నారు. ఉపాధ్యాయురాలు సోఫియా మాట్లాడుతూ డిగ్రీలు బీటెక్లు ఎంటెక్లు పీహెచ్డీలు చేసిన వారికి ఈ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాల ఉద్యోగాలు కల్పించడం చేతకాలేదు అన్నారు కానీ ఇంకా ముగ్గురు పిల్లలు కానీ జనాభాను పెంచమని చెప్పే దౌర్భాగ్యపు నేతలు ఉండడం దారుణమన్నారు. అనంతరం విద్యార్థినిలు తాను ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్వేగపూరితంగా ప్రసంగించారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వర్ రెడ్డి లెక్చరర్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడబిడ్డ వివాహానికి సరుకులు అందచేసిన జయన్న



**గుంతకల్లు మార్చి 7 ( ప్రజా జ్యోతి):** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ముదిగల్లు గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన ప్రమీద అనే అమ్మాయి కు తల్లి తండ్రులు చనిపోవడంతో అనాద గా ఉన్న ఆ అమ్మాయి కి పెళ్లి కుదిరింది.ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న కు తెలిపారు.తన వంతు సహాయంగా వివాహానికి కిరాణ సరుకులు అందచేసి మానవతా దృక్పథంతో తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.జయన్న మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా గుంతకల్లు పట్టణంలో అనేకమంది పేద మధ్యతరగతి విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ వాళ్ళ ను స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూనే ఈ విధంగా తన వంతు సహాయంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సామాజిక సేవను సామాజిక బాధ్యత గా తీసుకుని భవిష్యత్తులో కూడా తన శక్తి మేరకు సేవా కార్యక్రమాలు చేస్తూ సేవ చేయడం ఒక వరంగా భావిస్తున్నానని తెలిపారు.ఒక ఈ సరుకులను శివలింగప్ప (మాజీ సర్పంచ్ యర్రగుంట), రామలింగ (కానిస్టేబుల్). చేతులు మీదుగా అమ్మాయి వాళ్ళ బంధువులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో తన వంతు సహాయంగా రామలింగ (కానిస్టేబుల్) కూడా సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సురేష్(యర్రగుంట ఫీల్డ్ అసిస్టెంట్) తదితరులు పాల్గొన్నారు.

# పండితవిల్లూరు పాఠశాలలో ఐదుగురు మహిళా ఉద్యోగులకు సన్మానం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి మార్చి 7.:** పోడూరు మండలం పండిత విల్లూరు బాలుర పాఠశాలలో అంతర్జాతీయ . మహిళా దినోత్సవం సందర్భంగా ఐదుగురు మహిళా ఉద్యోగులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళబత్తుల వేంకటేశ్వర రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశాభివృద్ధి లో మహిళల పాత్ర ఎంతో ఉన్నతమైనదని, వారిని పూజించి, గౌర వించాలని తెలిపారు. ఉపాధ్యాయినులు వేము జస్వంతి, కడలి దుర్గ. టీ ఎస్ వి బి లక్ష్మి, సచివాలయం మహిళా పోలీసు కేతా సుబ్బలక్ష్మి, అంగన్వాడి టీచర్ సాగ భాగ్యలక్ష్మి లను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. పండితవిల్లూరు రు గ్రంథ పాలకులు కట్టా కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు బాలం సుబ్రహ్మణ్యం, కె.. నాగ శివరామ్,యస్ యమ్ సి వైస్ చైర్మన్ పితాని మీనాక్షి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ 1,00,116/- విరాళం అందజేత



**రుద్రవరం మార్చి 07 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని శ్రీ వాసాపురం ఆలయ అభివృద్ధికి దాతలు రూ 1 లక్ష 116 రూపాయల విరాళం అందజేశారు. శనివారం శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి గాను ఎల్లా వత్తుల గ్రామ వాస్తవ్యులు పి శేఖర్ వెంకటసుబ్బమ్మ దంపతులు 1,00116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సింగతల మధు సూదన్ రెడ్డి ఉపాధ్యక్షులు లింగం రంగనాయకులు కోశాధికారి ఈ కె.వి నరసిం హులు ఆలయ ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ, అన్నదాత ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడెంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక



**కూనవరం, మార్చి 07 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మర్రిగూడెంలో ఘనంగా నిర్వహిం చారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయు ణులకు అభినందనలు తెలుపుతూ పూలు, పండ్ల గుచ్చాలను అందించారు.మహిళలు జనాభాలో సగ భాగమని,అలాగే ప్రతి రంగంలో ముందంజ వేస్తూ అటు ఇంటి పనుల్లోనే కాకుండా అన్ని రంగాలలో రానిస్తున్నారని, వారి భాగస్వామ్యం సమాజాన్ని ముందు ఉండేలా చేయాలని వక్తలు పేర్కొన్నారు.విద్యార్థులకు చక్కటి స్ఫూర్తిదాయక వాతావరణంలో విజయపథంలో నడిపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకట్రావు తెలియజేసారు. కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం.వి కాళేశ్వరరావు,వ్యాయామ ఉపాధ్యాయులు పీ. కామేశ్వరరావు, భద్రమ్మ, భవాని, సీత, శాంతి,మమత,మరియు అటెండర్ మన్నెమ్మ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊరి బడి లేకపోతే బడుగులకు భవిష్యత్తు లేదు

-ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే యుటిఎఫ్ లక్ష్యం.

-ప్రాంతీయ సదస్సులో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలు లేకపోతే పేదలకు నాణ్యమైన విద్య అందదని, తద్వారా పేదల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. శనివారం సాయింత్రం బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కార్యదర్శి కె.సుధాకర్ అధ్యక్షతన "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం" అనే అంశంపై ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోన్ముఖాభివృద్ధికి పాటుపడుతూ, విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పాలకుల విధానాల ఫలితంగా ప్రమాదంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే లక్ష్యంగా హామీలిస్తున్న పాలకవర్గాలు తీరా గద్దినెక్కాక హామీలను విస్మరిస్తూ ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. గతంలో వైసిపి ప్రభుత్వం 117 జీవోను ప్రవేశపెట్టి, పాఠశాలల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. అప్పటి ప్రతిపక్ష హోదాలో వైసీపీ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పు పట్టిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం, తాము అధికారంలోకి రాగానే జీవో 117 ను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో 117 స్థానంలో జీవో 20 ని అమలు చేశారే తప్ప విధానాల్లో మాత్రం మార్పు లేదన్నారు. పాలకవర్గాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకునేందుకు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నారన్నారు. వివిధ యాప్ ల పేరుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేయడంలో పాలకవర్గాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థల ఆదేశాల మేరకే ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు విద్య అందకుండా చేస్తూ మరోవైపు ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోకి తరలి వెళ్లేందుకు మార్గం సుగమం చేస్తున్నారన్నారు. సాల్ట్ పథకం అమలులో భాగంగా ప్రపంచ బ్యాంకు నుండి 1750 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం వారితో చేసుకున్న ఒప్పందం మేరకు ప్రభుత్వ పాఠశాలలను, ఉపాధ్యాయులను కుదించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. అందులో భాగంగానే సాక్షాత్తు విద్యాశాఖ కమిషనర్ రాష్ట్రంలోని ఉన్న 43 వేల పాఠశాలల నుండి 11 వేల పాఠశాలను కుదిస్తామని ప్రకటించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,70,000 ఉపాధ్యాయ పోస్టులను 1,10,000 పోస్టులకు కుదించేందుకు ఆలోచన చేస్తున్నారన్నారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందకుండా చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 17వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు కొనసాగుతున్నాయని, 2020 నాటికి ప్రభుత్వ పాఠశాలలో 46 లక్షల మంది విద్యార్థులు కొనసాగుతుండగా 2025 నాటికి 31.50 లక్షల మందికి మంది మాత్రమే ఉన్నారని, ప్రస్తుతానికి ఆ సంఖ్య 29.30 లక్షల మందికి పడిపోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగకుండా కుట్రలు చేస్తూ, మరోపక్క ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య తగ్గిపోవటానికి ఉపాధ్యాయులే కారకులని చిత్రీకరించేందుకు పాలకుల ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల విధానాల ఫలితంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోకపోతే, పేదలకు ప్రభుత్వ విద్య దూరమయ్యే ప్రమాదముందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం-ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి మాసం నుండే ప్రభుత్వ బడుల్లో ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా నాలుగు దశలుగా నిర్వహించాలని, నిర్ణయించామని ఆ మేరకు మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో ప్రాంతీయ సదస్సులు నిర్వహించామని, రెండవ దశలో మండల స్థాయి సమావేశాలు, మూడవ దశలో ఇంటింటి ప్రచారం చేపట్టనున్నామని, నాలుగవ దశలో ప్రజా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాన్ని యుటిఎఫ్ భుజానికెత్తుకొని ముందుకు వెళ్తున్నా పాలకుల నుండి ఎలాంటి ప్రోత్సాహం లేదన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు పాఠశాలల్లో ఉదయం ఒక గంటపాటు, సాయంత్రం ఒక గంటపాటు అదనంగా పనిచేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.గోపీనాథ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచి రెడ్డి, సహాధ్యక్షుడు వై.రామయ్య, ట్రెజరర్ ఎ.లాజరస్, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి ఎం.రామచంద్రయ్య, ట్రెజరర్ బి.ఓబన్న, సహాధ్యక్షుడు వై.వెంకట రమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సి.హెచ్.సాగర్, నరసింహులు, కొండయ్య, మహమ్మద్ గౌస్, ఆర్.రమణ, బాల ఓబన్న, ప్రసాద్, ఆర్. రాజా, ఎం.గుర్రయ్య, కె.మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి

డాక్టర్ లక్ష్మీప్రసాద్



**రాయచోటి మార్చి 07 ప్రజా జ్యోతి :** మహిళలు అని రంగాలలో ముందంజలో ఉండాలని డాక్టర్ లక్ష్మీప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా ప్రజా చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో మార్చి 7 న ప్రత్యేక కార్యక్రమంనిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి ప్రసాద్ సూపరెన్టెంట్ మట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని, మహిళల అభివృద్ధి ద్వారా కుటుంబం మరియు సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలకు విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాలు పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తరువాత డాక్టర్ కోటేశ్వరమ్మ మట్లాడుతూ మహిళల ఆరోగ్యం, స్వయం ఉపాధి అవకాశాలు మరియు మహిళలపై జరిగే హింసను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి కూడా మహిళలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సిఎస్ డాక్టర్ హీనా , హెడ్ నర్స్ కె. విజయలక్ష్మి స్టాఫ్ నర్స్ రాణి, డాక్టర్లు గుల్షన్, నీలోఫర్ బేగం, ప్రకృతి లను అభినందించి, వారి సేవలను గుర్తిస్తూ సన్మానం చేయటం జరిగింది. సమాజంలో మహిళల గౌరవం మరియు భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివరగా ప్రజా చైతన్య సేవ సంగం ప్రాజెక్ట్ డైరెక్టర్ గడికోట చెన్నా రెడ్డి మట్లాడుతూ ఈ కార్యక్రమంలో మహిళల సాధికారత, సమాన హక్కులు, మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర గురించి అవగాహన కల్పించారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో మహిళలకు సమాన హక్కులు మరియు గౌరవం కల్పించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సంస్థ సిబ్బంధి, హాస్పిటల్ స్టాఫ్, స్థానిక ప్రజలు మరియు మహిళలు పాల్గొన్నారు.


# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ




**లక్కిరెడ్డిపల్లి మార్చి 07 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండలం దేవలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిమ్మనపల్లిమండలం గంగాపురం పల్లి వాస్తవ్యులు బి రెడ్డమ్మ గారి ఆర్థిక సహకారంతో క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు లయన్ శ్యామ్ తెలియజేశారు. అనంతరం దాత బి రెడ్డమ్మ మాట్లాడుతూ దివంగత బి వెంకటరమణారెడ్డి ( మా శ్రీవారు) జ్ఞాపకార్థం ఈరోజు పిల్లలకు మంచి సేవా కార్యక్రమాలను చేయాలని ఉద్దేశ్యంతో లక్కిరెడ్డిపల్లి మండలం దేవలంపల్లి స్కూలుకు క్రీడా దుస్తులు అందించడం జరిగిందని తెలియజేశారు పిల్లలు మంచి ఆరోగ్యంగా ఉండాలని మంచి చదువులు చదువుకోవాలని ఎప్పుడూ తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని తెలియజేశారు అనంతరం ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి గారు మాట్లాడుతూ లయన్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు రాయచోటి నియోజకవర్గం లో చాలా సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆ భాగంగా మా స్కూల్ కూడా ఈరోజు ఇంత మంచి కార్యక్రమం చేయడం సంతోష్ కరమైన విషయం అని లయన్ క్లబ్ వారిని ఆదర్శం తీసుకొని దాతలు ముందుకు వచ్చి మంచి సేవ కార్యక్రమాలు చేయాలని వారికి తెలియజేశారు వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి సభ్యులు లయన్ ఎస్ రామాంజనేయరెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందము తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించాలి

పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్



**హొళగుంద, మార్చ్ 7, ప్రజా జ్యోతి న్యూస్** - మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు తమ ఇల్లు,కొళాయి,దుకాణాలు తదితర పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మేజర్ పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్వర్ణ పంచాయితీ పోర్టల్ పై శనివారం ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిల్ కలెక్టర్లు ఇంటింటికి వెళ్లి పన్నులు వసూలు చేసే వారిని, ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్లైన్ నందు ప్రజలు పన్నులు చెల్లించాలని తెలిపారు. స్మార్ట్ ఫోన్ లేనివారు పంచాయతీ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించి తమ పన్నులు చెల్లించి, స్వర్ణ పంచాయతీ పోర్టల్ ఆన్లైన్ రసీదును పొందాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ వివిధ పన్నులను సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపోలో క్యాన్సర్ సెంటర్ కన్సల్టెంట్ రేడియేషన్ డాక్టర్ కోన జయశ్రీ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె సర్వైకల్ కాన్సర్ , ఇతర కాన్సర్లపై అవగాహన కల్పిస్తూ ,మహిళలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్ మధుసూదన రావు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో మహిళలు అంజి రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు.మహిళలు సర్వతో ముఖాభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఏ దేశంలో స్త్రీలు ఆర్థికంగా,రాజకీయంగా , సామాజిక స్వావలంబన కలిగి ఉంటుందో ఆ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో సేవలు అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకుడికి పరామర్శ



**కూనవరం మార్చి 7 ( ప్రజా జ్యోతి),, :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెలికాని ఉమా అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి విఆర్ పురం మండల తెదాపా బృందం పరామర్శించడం జరిగింది. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాను. పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందించిన ఆయనకు ఈ క్లిష్ట సమయంలో పార్టీ మొత్తం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు .మానసికంగా ధైర్యంగా ఉండి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించాను. ఈ పరామర్శ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యాల రామారావు,మండల అధ్యక్షులు బొర్ర నరేష్,బొర్ర ఆది, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దు, బొర్రా నరసింహారావు, సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, సర్ఫరాజ్,బింగు విష్ణు, పాల్గొని ఉమా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కు మాతృ వియోగం.



**మార్చి 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అయన మాతృమూర్తి అన్వర్ జాన్ (72) శనివారం కన్ను మూశారు. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుది శ్వాస విడిచారు. నెల్లూరు నగరంలోని హరనాథపురం లోని అబ్దుల్ అజీజ్ నివాసం నుంచి రేపు మధ్యాహ్నం 12.00 గం. లకు ఆమె అంత్యక్రియలు ప్రారంభం అవుతాయి. ఫతేఖాన్ పేట లోని మస్జిద్ ఏ కలాన్ లో అంత్యక్రియలు జరుగుతాయని ఆయన తెలియజేశారు.

# పేదలకు సొంత ఇంటిని పూర్తి చేసి ఇవ్వడమే ప్రధాన లక్ష్యంగా గృహనిర్మాణశాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశించారు.



**మార్చి 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** శనివారం కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాల్లో జిల్లాలో గృహనిర్మాణాల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆప్షన్-3 క్రింద గుర్తించిన నాణ్యత లేని ఇళ్ల నిర్మాణాలను వెంటనే సరిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ ఇళ్ల నిర్మాణాల మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. పూర్తి చేసిన ఇళ్లకు వెంటనే బిల్లులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అధికారులు కాంట్రాక్టర్లను సమన్వయం చేసు కుంటూ ఆప్షన్ 3 ఇళ్లను వేగంగా పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. వీలైనన్ని ఎక్కువ ఇళ్లను పూర్తిస్థాయిలో నిర్మించి పేదలకు అందించడమే లక్ష్యంగా బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ ఇంచార్జ్ పిడి మోహన్ రావు, డిఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులపై విజ్ఞాన సదస్సు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆక్షన్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ లో భాగంగా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి జ్యోత్స్న పొందూరు బ్రిక్ ఇండస్ట్రీ ,రాపాక మరియు పొందూరు ను సందర్శించారు. ఆ ప్రాంగణంలో బాండెడ్ లేబర్ సిస్టమ్ ఉన్నది లేనిది తెలుసుకున్నారు. అనంతరం కార్మికుల హక్కులపై విజ్ఞాన సదస్సు నిర్వహించారు. వీటితోపాటు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కెట్ యాడ్ ఆవరణంలో మహిళల యొక్క హక్కులు ,చట్టాలు వివరాలను తెలియజేశారు. ఈ సదస్సు లో ఎం రాము ,కె అశోక్ కుమార్ , న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉపాధిలో 'ఉపాయం' నేర్చారు

### ఎన్ యమ్ యమ్ ఎస్ యాప్‌లో గోల్‌మాల్

### ముఖ ఆధారిత హాజరు చెప్పుకోవడానికి పరిమితం.

### గిరిజనులది కష్టం,గిరిజనేతరులది ఫలితం

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 7:** మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో అమలు అవుతున్న ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఎన్ యమ్ యమ్ ఎస్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాల్లో అనేక లోపాలు బయటపడుతున్నాయి.పనులకు హాజరయ్యే కూలీల వివరాలను నమోదు చేసే సమయంలో పేరు ఒకరిది,ఫోటో మరొకరిదిగా నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఒకే ఫోటోను ఉపయోగించి పలువురు కార్మికులకు మస్టర్లు నమోదు చేసిన ఘటనలు కూడా బయటపడుతున్నాయి.అమాయక గిరిజనులు మాత్రం మేము పనికి వెళ్ళాం,మాకే మస్టర్లు పడతాయని సంతోషంగా ఉన్నారు.ఉపాధి హామీ పథకంలో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన ఎన్ యమ్ యమ్ ఎస్ యాప్‌ను కొందరు సిబ్బంది తమకు అనుకూలంగా వినియోగిస్తున్నారని ఓ పంచాయతీ లోని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీంతో నిజంగా పనికి హాజరైన కూలీలకు సరైన హాజరు నమోదు కాకపోవడం, కొందరికి అన్యాయంగా లాభాలు చేకూరే పరిస్థితి ఏర్పడుతోంది.ఈవ్యవహారంపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ఎన్ యమ్ యమ్ ఎస్ యాప్‌లో నమోదైన మస్టర్లను పరిశీలించి,అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## అంగన్వాడీ టీచర్లకు వైద్య పరీక్షలు.

**ముత్తుకూరు, మార్చి 7( ప్రజా జ్యోతి) :** ముత్తుకూరు సెక్టార్ పరిధిలో అంగన్వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్య పరీక్షలు నిర్వహించింది. 23 మందికి సాధారణ వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేశామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డిసిసి అధ్యక్షులు మాదేపల్లి సత్యనారాయణ రావు ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కాకినాడ జిల్లా మార్చి 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త నిరంతరం శ్రమించాలని డిసిసి అధ్యక్షులు మాదేపల్లి సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు వికారాబాద్‌లో జరిగిన తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులు (సృజన అభియాన్) ముగించుకుని వచ్చిన ఆయనకు, ప్రత్తిపాడు పార్టీ కార్యాలయంలో పీసీసీ సభ్యులు, డిసిసి ఉపాధ్యక్షులు, ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేత, ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాదేపల్లి మాట్లాడుతూ శిక్షణ శిబిరంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, నాయకత్వ పటిష్టత, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, సోషల్ మీడియా వినియోగంపై నిపుణులు దిశానిర్దేశం చేశారని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొప్పన కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మొయ్యేటి సూర్య ప్రకాష్, సురేష్, దాసరి సత్తిబాబు, కొల్లు వీర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు




**బుచ్చిరెడ్డిపాలెం 7 :** శ్రీ గోపాలకృష్ణయ్య పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ శ్రీదేవి విచ్చేసి. మహిళలు నేడు అని రంగాల్లో ఎదిగారని స్వాభిమానంతో దేశభక్తితో తమ కుటుంబాలను కూడా అంతే స్థాయిలో ఎదగాలని కోరారు. సమాజ అభ్యున్నతి కి. ఎందరో మహిళలు కృషి చేశారని మనం కూడా మన కుటుంబాలను చూసుకుంటూ మన పిల్లలను సమాజం లో మంచి. మార్పు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఈ పాఠశాలలో చదివి మెడిసిన్ పూర్తిచేసినడాక్టర్ . వర్ణ జోస్తుల మోహనకృష్ణను అభినందించారు. ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నేలనూతల శైలజ ప్రిన్సిపాల్ సురేఖ, గిరిజ, అనిత మాధవి,. విజయలక్ష్మి రాజేశ్వరి. మీర్జాను,. అమీర్ . తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జనసైనికులకు 'ఉద్యమి' కొండంత అండ

### : మేడిశెట్టి సూర్యకిరణ్

### ప్రత్తిపాడులో గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో జోరుగా జనసేన సభ్యత్వ నమోదు

**కాకినాడ జిల్లా మార్చి 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** జనసేన పార్టీ కార్యకర్తలకు, జనసైనికులకు 'ఉద్యమి' సభ్యత్వం కొండంత అండగా నిలుస్తుందని ఆ జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్( బాబి) పేర్కొన్నారు. శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ మండల యువ నాయకులు గోపిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన 'జనసేన ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ప్రజల్లో అవగాహన.. సభ్యత్వాల జోరు ఈ సందర్భంగా సూర్యకిరణ్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్తిపాడు మెయిన్ రోడ్డు, కూరగాయల మార్కెట్ పరిసరాల్లో పర్యటించారు. స్థానిక దుకాణదారులు, చిరు వ్యాపారులు మరియు కార్మికులతో నేరుగా మాట్లాడి, ఉద్యమి సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే సామాజిక, ఆర్థిక భరోసా గురించి వివరించారు. ఈ సందర్భంగా అనేకమంది కార్మికులు ఉత్సాహంగా సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. ?అవినీతి రహిత పాలనే లక్ష్యం సూర్యకిరణ్ మాట్లాడుతూ, "ప్రశ్నించే తత్వం, అవినీతి లేని పారదర్శక పాలన అందించడమే జనసేన పార్టీ ప్రధాన సిద్ధాంతాలు. రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ జనసేన కుటుంబంలో భాగస్వాములు కావాలి. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసేనను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు పెంటకోట మోహన్, దాసం శేషారావు, రామకుర్తి కామేష్, దలే జ్యోతి, మోర్త లాజరు, అమరాధి శివ, పవన్ కళ్యాణ్, జనసేన పార్టీకి చెందిన స్థానిక నేతలు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.



# సూర్యారాయ డిగ్రీ కళాశాల లో జాబ్ మేళా

**కాకినాడ జిల్లా మార్చి 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** పిఠాపురం పట్టణంలో శ్రీ సూర్యరాయ డిగ్రీ కళాశాలలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రెసిడెంట్ హబీబ్ భాషా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధ సంస్థ నిరుద్యోగ విద్యార్థులకు ఆశాజనకంగా ఎస్ డి వి పి వి ఎస్ ఎల్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ మరియు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు విచ్చేసారు.జాబ్ మేళాలో ఉద్యోగం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఆఫర్ లెటర్లు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మరియు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఏదైనా సాధించాలంటే పట్టుదల కృషి ఉండాలని సమయం కోసం వేచి చూడాలని, పిఠాపురం నియోజవర్గంలో యువతకు ఎక్కువ ప్రాధాన్యం కల్పిస్తూ ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని,దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ జాబ్ మేళా కు 1,793 మంది హాజరు అయ్యారు అని, చివరకు సెలెక్ట్ అయ్యిన కాండిడేట్ లు 932 మంది అని తెలిపారు.అనంతరం జనసేన నాయకులు మెహమ్మద్ హబీబ్ బాషా మాట్లాడుతూ మా కాకినాడ జిల్లా అంటే ఉద్యోగాల నిలయంగా మా ఆదినాయకుడు పవన్ కళ్యాణ్ తీర్చిదిద్దుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యరాయ డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ ఎండి. చాంద్ భాషా, డైరెక్టర్ మహమూద్ బాషా, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కే. వీ. అర్. మూర్తి, వెంకీ రియదెన్సీ డైరెక్టర్ చిట్టూరి గీతార్ధ, జనసేన సీనియర్ నాయకులు రాయవరం శ్రీను, వి. డి. ప్రసాద్,దాదాపు 44 యం. యన్. సి, ఫార్మా కంపెనీ లు, ఐ.టీ, నాన్ ఐటీ, మెడికల్ కోడింగ్, కన్స్ట్రక్షన్, సర్వేయింగ్, బ్యాంకింగ్, టెలికాలింగ్, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు కాలేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పత్తిపాడు అఖిల్ విద్యా సంస్థలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**కాకినాడ జిల్లా మార్చి 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** అఖిల్ విద్యా సంస్థలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాజంలోని వివిధ రంగాల్లో అత్యున్నత సేవలు అందిస్తున్న మహిళా మూర్తులను ఘనంగా సన్మానించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించారు.?ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభను చాటుతున్నారని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవార్స్ హాస్పటల్ ఎండి డాక్టర్ విజయ, మండల వ్యవసాయ అధికారి అమృత, ఎస్సై లక్ష్మీకాంతం లును విద్యా సంస్థల కరస్పాండెంట్ ఇనకోటి సునీత శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. మహిళల సాధికారతకు ఇలాంటి వేడుకలు స్ఫూర్తినిస్తాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొప్పుల సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు నాగశ్రీ, నాగదివ్యశ్రీ ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ ప్రారంభించిన ఎంపీపీ తోట రవి,




**కాకినాడ జిల్లా మార్చి 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ తోట రవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులతో కలి సి మండల కేంద్రమైన కిర్లం పూడిలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ఎంపీపీ తోట రవి ప్రారంభించారు.మహిళల సాధికారత భద్రత మరియు మహిళలు సమాన హక్కులపై అవగాహనపెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీ కిర్లంపూడి ఎంపీడీవో కార్యాలయం నుండి ప్రారంభమై ముఖ్య రహదారుల మీదుగా సాగింది.మహిళల గౌరవం,మానత్వం,భద్రతపై నినాదాలు చేస్తూ పాల్గొన్నవారు ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ మాట్లాడుతూ మహిళలకు ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే శారు."మహిళలు సమాజానికి వెన్నెముకలాంటి వారని,వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా మనమందరం ఒక్కటిగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తూము కుమార్, ఏపీఎం శరకణం వేదకుమారి,ఎంఈఓలు టి జోసెఫ్, మక్కా చిన్నారావు,ఈవోపీఆర్డి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ శంఖవరం ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ సిబ్బందికి వైద్య పరీక్షలు

### --మహిళా సాధికారతపై "సైకిల్"పై అవగాహన ర్యాలీ

### --అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 2 నుండి 20 వరకు కార్యక్రమాలు



**కాకినాడ జిల్లా మార్చి 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రౌతులపూడి మండలం పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 2 నుండి 20 వ తేదీ వరకు జరగనున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం రౌతులపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళల చట్టాలు, ఆడపిల్లల చదువు,కెరీర్ గైడెన్స్,మహిళా సాధికారత విషయాలపై విద్యార్థినీలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.మహిళల గౌరవం,మానవత్వం, భద్రతపై నినాదాలు చేస్తూ వారు ప్రజల్లో చైతన్యం కల్పించారు.అలాగే రౌతులపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో,శంఖవరం,ఎదమల్లా పురం,శాంతి ఆశ్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అంగన్వాడీ కార్యకర్తలకు,ఆయాలకు వైద్య పరీక్షలు చేశారు.అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా బిపి,షుగర్ ఉన్నవారికి ఈసీజీ పరీక్షలు చేసి తగు జాగ్రత్తలు సూచించారు.ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి,శంఖవరం పిహెచ్సి వైద్యులు డాక్టర్ సాయి మోహన్ రెడ్డి,డాక్టర్ రవి శంకర్,పెదమల్లాపురం పిహెచ్సి వైద్యులు డాక్టర్ సౌమ్య,అంగన్వాడీ సూపర్వైజర్ నాగమణి,అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



**మార్చి 07 ప్రజా జ్యోతి న్యూస్ :** కడప జిల్లా మైలవరం మండలం గొల్లపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ వివాహ కార్యక్రమానికి గిరిధర్ రెడ్డి, వద్దిరాల రామాంజనేయులు యాదవ్ తదితర నాయకులు కూడా హాజరయ్యారు. వధూవరులను అభినందిస్తూ వారికి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు వధూవరుల కుటుంబ సభ్యులను అభినందిస్తూ, ఇలాంటి శుభకార్యాలలో గ్రామస్తులందరూ కలసి పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు. వివాహ వేడుక ఉత్సాహబరిత వాతావరణంలో జరిగింది.




# అమ్మే అసలైన స్ఫూర్తి!

బాల్యం నుంచీ అన్ని రకాలుగా అండగా నిలిచిన తన తల్లే.. తనకు స్ఫూర్తి అని చెబుతున్నది రకుల్‌ప్రీత్ సింగ్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాజాగా, ఓ జాతీయ మీడియాతో మాట్లాడింది. జీవితంలో తనకు ప్రేరణగా నిలిచిన మహిళల గురించి ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. నేటితరం మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారనీ, ప్రతిరంగంలోనూ బలమైన ప్రభావాన్ని చూపుతున్నారనీ పేర్కొన్నది. “మన చుట్టూ ఉన్న మహిళలను అభినందించడం, వారి విజయాలను గుర్తించడం, వారి కలలకు మద్దతుతోపాటు బలాన్ని కూడా అందివ్వడమే.. మహిళా దినోత్సవ ఉద్దేశం” అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నది. ఇక స్ఫూర్తిదాయకమైన మహిళలతో సమయం గడపడమే తనకు అత్యంత ఇష్టమైన వ్యాపకాల్లో ఒకటని వెల్లడించింది. ఈ సందర్భంగా ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. తన తల్లే తనకు ప్రేరణ అని చెప్పుకొచ్చింది. “మా అమ్మే నాకు స్ఫూర్తి. నా బలం. ఆమే నాకు అతిపెద్ద ప్రేరణ. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సానుకూలంగా ఉండటాన్ని మాకు బాల్యం నుంచే నేర్పించింది” అంటూ తల్లి గురించి తెలియజేసింది. ఆమెవల్లే ఈరోజు తాను ఈస్థితిలో ఉన్నాననీ వెల్లడించింది. “మా అమ్మ చిన్నప్పటి నుంచే నాకు కష్టపడి పనిచేయడం, నన్ను నేను నమ్ముకోవడం నేర్పింది. ఎల్లప్పుడూ నాపై ఎంతో నమ్మకం ఉంచేది. నేను కూడా ఆమె నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్నా! ఇక మా అమ్మ ప్రతి బాధ్యతనూ ఎంతో దయతో నిర్వహించేది. అందుకే.. ఎన్నో విషయాల్లో నాకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది” అంటూ చెప్పుకొచ్చింది.




# ‘ద్రోణ’లో బికినీ అందుకే వేశాను

చాలా సంవత్సరాల క్రితం ప్రియమణి, నితిన్ హీరోగా రూపొందిన ద్రోణ అనే చిత్రంలో హీరోయిన్గా నటించింది. ఈ సినిమా సమయంలో టాలీవుడ్ ఇండస్ట్రీలోని హీరోయిన్లు పెద్దగా బికినీ సన్నివేశాలు చేసేవారు కాదు.అలాంటి సమయంలో ద్రోణ చిత్రంలో ప్రియమణి బికినీ వేసుకుంది. దానితో ఆ టైంలో ఈ విషయం చాలా పెద్ద న్యూస్ అయింది. అలాగే ప్రియమణికి కూడా ఈ సినిమా ద్వారా మంచి గుర్తింపు వచ్చింది. తాజాగా ఈ బ్యూటీ వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించి, దర్శకత్వం వహించిన సరస్వతీ చిత్రంలో కీలకమైన పాత్రలో నటించింది.ఈ సినిమా ఈరోజు విడుదలైంది. ఈ సినిమా విడుదల సందర్భంగా వరలక్ష్మి శరత్ కుమార్ తో పాటు ప్రియమణి కూడా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో భాగంగా ద్రోణ సినిమాలో బికినీ వేయడం గురించి ఆమె ఓపెన్ అయింది. తాజాగా ప్రియమణి మాట్లాడుతూ... “చాలా సంవత్సరాల క్రితం నేను ద్రోణ సినిమాలో స్విమ్ సూట్ వేశాను. కామన్ గా మనం స్విమ్ చేయడానికి వెళ్లేటప్పుడు చీర కట్టుకొని వెళ్లలేము, స్విమ్ సూట్ వేసుకొని వెళ్ళాలి. ఆ సినిమా సమయంలో దర్శకుడు మీరు స్విమ్ సూట్ వేసుకుంటారా అని అడిగారు, నాకు ఇందులో పెద్దగా ఏముంది వేసేద్దాం అని అనుకున్నాను, అలాగే చేశాను. మనం ఫారన్ కంట్రీస్ కి వెళ్ళినప్పుడు అక్కడ ఎంతోమంది స్విమ్ సూట్ వేసుకొని ఉంటారు, నాకు సినిమాలో కూడా స్విమ్ సూట్ వేసుకోవడం అలాగే అనిపించింది” అని ఈమె చెప్పుకొచ్చింది. ఇకపోతే ప్రస్తుతం ప్రియమణి చేతిలో చాలా సినిమాలు ఉన్నాయి. చిరంజీవి, బాబి కాంబోలో తెరకెక్కబోయే సినిమాలో కూడా ప్రియమణి హీరోయిన్గా కనిపించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.



# ‘మంత్ర’లో చార్మి 15 నిమిషాలే ఉంటుంది

ప్రముఖ నటుడు శివాజీ తాజాగా సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని అనే చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడమే కాకుండా ఈ సినిమాను నిర్మించాడు. ఇందులో లయ హీరోయిన్గా నటించింది. ఈ సినిమా ఈరోజు అనగా మార్చి 6వ తేదీన థియేటర్లలో విడుదలైంది. మొదటగా ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఈ సినిమాను ఓటీటీలో కాకుండా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ సినిమా విడుదల సందర్భంగా శివాజీ వరుసగా అనేక ఇంటర్వ్యూలలో పాల్గొంటూ వస్తున్నాడు. అందులో భాగంగా తనకు సంబంధించిన అనేక విషయాలను కూడా ఈయన తెలియజేస్తున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో భాగంగా మీరు చాలా సంవత్సరాల క్రితం చార్మి ప్రధాన పాత్రలో రూపొందిన ‘మంత్ర’లో నటించారు కదా? అనే ప్రశ్న ఎదురయింది. దానికి ఆయన చార్మి ప్రధాన పాత్రలో నటించిన సినిమా కాదు, అది నా సినిమా. అందులో చార్మి పాత్ర కేవలం 15 నుండి 20 నిమిషాలు మాత్రమే ఉంటుంది. సినిమాలో మొత్తం నేనే కనబడతాను. ఆ సినిమా విడుదలకు ముందు ఆ మూవీ యూనిట్ వారు నా పాత్రను పెద్దగా ఫోకస్ కాకుండా చూడాలనుకున్నారు, అది సక్సెస్ అయ్యింది. ఇక మంత్ర సినిమాతోనే తెలుగు సినీ పరిశ్రమలో హర్రర్ ప్లస్ కామెడీని మిక్స్ చేశారు. ఆ సినిమా కంటే ముందు ఆ జోనర్ లో తెలుగులో ఒక్క సినిమా కూడా రాలేదు. అప్పట్లో మంత్ర చిత్రం అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది అని శివాజీ తాజాగా చెప్పుకొచ్చాడు.



# ఆ పాత్ర మిస్సయ్యాను

నటనలో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న యాక్టర్ లయ. సినిమాలకు టాటా చెప్పి అమెరికాలో స్థిరపడింది. ఇటీవలే మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. నటుడు శివాజీతో కలిసి.. ‘సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని’ అంటూ ఫ్యామిలీ థ్రిల్లర్‌తో థియేటర్లలో సందడి చేస్తున్నది. ఈ సందర్భంగా లయ పంచుకున్న కబుర్లు ఇవి.. నా కూతురు శ్లోకాకు నాలాగే యాక్టింగ్ అంటే ఇష్టం. గతంలో రవితేజ నటించిన ‘అమర్ అక్బర్ ఆంటోని’ సినిమాలో ఇలియానా చిన్నప్పటి పాత్రలో నటించింది. సినిమాల్లో రాణించాలనే ఆలోచనతో ఉన్నది. అవకాశం వస్తే తనూ మీ ముందుకు వస్తుంది. ‘సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని’ సినిమాలో పాయ అంటూ సాగే పాట విని ఆశ్చర్యానికి గురయ్యాను. నిజంగా నాకు ఆ సమయంలో పాయ అంటే తెలియదు. ‘ఆ మాత్రం కూడా తెలియదా!’ అని మీరు అనుకోవచ్చు కానీ నాకు నిజంగా తెలీదండి. ఆ తరువాత తెలుసుకున్నా.. పాయ అంటే ఓ నాన్‌వెజ్ వంటకం అని. అరవింద సమేత సినిమాలో జగపతిబాబు భార్య పాత్ర చేయమని ఆఫరొస్తే అది మరీ చిన్నరోల్ అని భావించి తిరస్కరించాను. సినిమా విడుదలయ్యాక తెలిసింది నేను చేసిన తప్పేమిటో? చాలా పవర్‌ఫుల్ రోల్ మిస్స్ అయ్యాను అని బాధపడ్డాను. పూర్తి కథ వినకుండానే ఆ పాత్రను వదులుకున్నందుకు పశ్చాత్తాపడ్డాను. ఇలాంటి తప్పుడు నిర్ణయాల వల్ల సూపర్‌హిట్ సినిమాల్లో అవకాశాలు కోల్పోయాను. ఒకసారి హైదరాబాద్‌లో విహారయాత్రకు వెళ్లినప్పుడు అక్కినేని కుటుంబరావు టీమ్ నన్ను చూశారు. వాళ్లు తీయబోయే ‘భద్రం కొడుకో’ సినిమాలో బాలనటిగా చేయమని అడిగారు. నేనూ ఇష్టంతో నటించా. ఆ తరువాత రాఘవేంద్రరావు నిర్వహించిన జెమినీ టీవీ స్టార్ 2000 కంటెస్ట్ ద్వారా ఇండస్ట్రీలోకి వచ్చా. ఆ పోటీలో శివాజీ కూడా పాల్గొన్నారు. అప్పటినుంచే మా ఇద్దరికీ పరిచయం ఏర్పడింది. శివాజీతో కలిసి ‘మిస్సమ్మ, అదిరిందయ్యా చంద్రం, టాటా బిర్లా మధ్యలో లైలా’ సినిమాల్లో చేశాను. ఆయనతో పనిచేయడం ఎంతో ఈజీ. నటనకు స్వేచ్ఛనిచ్చే తెలుగు హీరోల్లో బాలకృష్ణగారి రూటే సపరేట్. ఆయనతో కలిసి నటించిన విజయేంద్ర వర్మ సినిమా ఎంతో ప్రత్యేకం.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Spuhrthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,